

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 216 గురువారం 06 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



## మౌలిక సదుపాయాలు విస్తరించాయి

- ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ ప్రజల జీవితాల్లో చాలా మార్పులు వచ్చాయి
- ఆర్టికల్ 370 రద్దు తర్వాత- జమ్మూకశ్మీర్ విద్య, వైద్యం, వ్యాపార, క్రీడా రంగాలు మెరుగయ్యాయ్
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యాపార, క్రీడలు వంటి రంగాల్లో అవకాశాలు

## నిరసనల వేళ పోలీసులు సంయమనం పాటించాలి

- యువతపై కఠినంగా వ్యవహరించడం సరికాదు
- మార్చ్ టూ పార్లమెంట్ విషయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- రాళ్లు విసిరిన యువతపై కఠినంగా వ్యవహరించడం సరికాదని వ్యాఖ్య
- విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారి సమస్యను వినాలన్న సుప్రీం
- యువత హింసకు పాల్పడకుండా ఉండేలా మనం జాగ్రత్తగా వ్యవహరించాలి



# అపోహలు వద్దు



- గోదావరి నది వెంబడి ఏ స్నాన ఘట్టంలో పుష్కర స్నానం ఆచరించినా పుణ్యం లభిస్తుంది
- భక్తుల్లో విశ్వాసాన్ని కల్పించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేయాలన్న సీఎస్ జి.సాయి ప్రసాద్
- ఇకపై పుష్కరాల ఏర్పాట్లపై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష
- 2027 గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు

**అమరావతి**

రానున్న 2027 గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది. గోదావరి నది వెంబడి ఏ స్నాన ఘట్టంలోనైనా పుణ్యస్నానం ఆచరించవచ్చనే విస్తృత అవగాహనను కల్పించేలా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించింది. అందులో భాగంగా ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి.సాయి ప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. గోదావరి పుష్కరాలపై సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. "స్నానం – దానం – పితృతర్పణం" వంటి నినాదంతో - మిగతా3లో



## జమ్మూకశ్మీర్, లద్ధాఖ్

# భారత్‌లో అంతర్భాగమే

- భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేందుకు పాక్ దుష్ప్రచారం
- దాయాదికి కేంద్రం చురకలు
- జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలు భారత్‌లో అంతర్భాగమేనని వ్యాఖ్యానించిన జైస్వాల్
- భారత్‌పై ఆరోపణలు చేయడం కంటే ముందుగా పీఓకేలో జరుగుతున్న రక్తపాతాన్ని ఆపాలని సూచన

## విశాఖ సమగ్రాభివృద్ధికి

# మైక్రో ప్లానింగ్

- వీఈఆర్ ప్లానింగ్ కోసం ఆంధ్రా యూనివర్శిటీ సేవలు
- విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికల సమీక్షలో సీఎం చంద్రబాబు
- వీఈఆర్ పరిధిలో మొత్తంగా రూ. 9.50 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం
- బేసిటీ ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం



**అమరావతి**

విశాఖ ఎకనమిక్ రీజియన్ సమగ్రాభివృద్ధికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలను రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ రీజియన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను, అన్ని రంగాలను పరిగణనలోకి తీసుకుంటూ పూర్తి స్థాయి అభివృద్ధి ప్రణాళిక చేయాలని సూచించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో విశాఖ ఎకనమిక్ రీజియన్ – వీఈఆర్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం సమీక్షించారు. విశాఖ రీజియన్ పరిధిలో కొత్త ప్రాజెక్టులు.. సీఆర్జెడ్ రీ–క్లాసిఫికేషన్, వైజాగ్ బే సిటీ, బే–సిటీ అథారిటీ ఏర్పాటు వంటి అంశాలపై సీఎం సమీక్షించారు. వీఈఆర్ పరిధిలో మొత్తంగా రూ. 9.50 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చేందుకు - మిగతా3లో

## చంద్రబాబు పాలన రైతులకు

# హానికరం

- పొగాకు రైతులను వెంటనే ఆదుకోవాలి
- వెంటనే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాలి
- తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో పర్యటించిన మాజీ సీఎం వైయస్ జగన్



**దేవరపల్లి**

రైతులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. అధికారంలోకి రాగానే రైతులకు రెట్టింపు సాయం చేస్తాం అని చంద్రబాబు చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేశారని ధ్వజమెత్తారు. తీవ్ర ప్రతికూల పరిస్థితుల మధ్య నష్టపోతున్న పొగాకు రైతులతో స్వయంగా మాట్లాడేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో పర్యటిం చారు. స్థానిక పొగాకు కొనుగోలు కేంద్రం సందర్శించిన ఆయన, కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖిలో పాల్గొన్న ఆయన, పొగాకు పంట సాగు, గిట్టుబాటు ధర, కొనుగోళ్లు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర వివరాలు ఆరా తీశారు. రైతుల సమస్యలు, ఇబ్బందులపై వారితో నేరుగా చర్చించిన వైయస్ జగన్, అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ ఏం మాట్లాడారంటే..: అన్నింటా విధ్వంసం. ప్రశ్నిస్తే అరెస్టులు. ఈ 26 నెలల చంద్రబాబునాయుడు పాల నలో ఈరోజు అన్ని వర్గాలు నష్టపోయిన పరిస్థితులు కనిపిసా ్తయి. ఈరోజు చంద్రబాబు పరిపాలన లో ఏం జరుగుతోంది అంటే, విద్య, వైద్యం, వ్యవసాయం, - మిగతా3లో

## యువతపై జరిగిన హింసకు అమిత్ షానే బాధ్యుడు

- విద్యార్థులకు సంబంధించి ఏం జరిగిందో పార్లమెంటులో వివరించే ధైర్యం ఆయనకు లేదని విమర్శలు
- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- రాజ్యాంగం కోసం పోరాడి, భారతదేశ భావనను పరిరక్షించిన వేలాది మంది విద్యార్థులను చూసి గర్వంగా ఉంది
- తమ భవిష్యత్తు కోసం, న్యాయమైన పరీక్షా విధానం కోసం విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలపడంలో ఎలాంటి తప్పులేదు






## మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లేవ్

- డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల కోసం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు లేవు
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టత- బిల్లులపై రాహుల్ గాంధీతో చర్చలు
- 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు

# బీసీలకు చట్టంతో రక్షణ

- దేశంలోనే మొదటి సారి బీసీ రక్షణ చట్టం ఏపీలోనే
- మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు, పార్థసారథి
- బీసీ ముసాయిదా రక్షణ చట్టం జాతీయ బీసీ కమిషన్ దృష్టికి తీసుకెళతాం
- కేంద్ర ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా బీసీ రక్షణ అమలయ్యేలా చర్యలు



**అమరావతి**

బీసీ రక్షణ చట్టంతో వెనుబడిన వర్గాలు గౌరవ ప్రదంగా సామాజిక జీవనం కొనసాగించేలా రక్షణ కల్పిస్తున్నామని, కులం, వృత్తుల పేరుతో దూషిస్తే కఠినంగా శిక్షించేలా చట్టం రూపొంది స్తున్నామని మంత్రులు ఎస్.సవిత, అచ్చెన్నాయుడు, పార్థసారథి తెలిపారు. ఈ చట్టంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల అభిప్రాయాలు తీసుకున్నామని, - మిగతా3లో

# బీసీలకు 'చట్టం'తో రక్షణ

-మొదటిపేజీ తరువాయి

త్వరలో జిల్లా స్థాయిలోనూ బీసీ సంఘాల ప్రతినిధుల నుంచి సలహాలు తీసుకుంటామని తెలిపారు. బీసీ ముసాయిదా రక్షణ చట్టం జాతీయ బీసీ కమిషన్ దృష్టికి తీసుకెళతామని, అక్కడ అనుమతి రాగానే అసెంబ్లీలో ఆమోదానికి ప్రవేశపెడతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా బీసీ రక్షణ అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్ లో బీసీ ముసాయిదా రక్షణ చట్టంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో బుధవారం కీలక సమావేశం జరిగింది. సమావేశ అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రులు మాట్లాడారు. ముందుగా మంత్రి సవిత సవిత మాట్లాడుతూ.. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు బీసీ రక్షణ చట్టాన్ని కూటమి ప్రభుత్వం తీసుకొస్తోందన్నారు. బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. బీసీలను వేధించినా, జాతి, కుల వృత్తుల పేరుతో దూషించినా బీసీ రక్షణ చట్టం కింద శిక్షార్హులున్నారు. బీసీ రక్షణ చట్టం కేసుల్లో సత్వర పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా ఏపీలోనే బీసీ రక్షణ చట్టాన్ని రూపొందిస్తు న్నామన్నారు. సమావేశంలో ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందజేసిన సలహాలు సూచనలను ఇప్పటికే రూపొందించిన బీసీ ముసాయిదా రక్షణ చట్టం బిల్లులో పొందుపరుస్తామన్నారు. బీసీలు సమాజానికి బ్యాక్ బోన్లు అని వ్యక్తులు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ అని మంత్రి సవిత తెలిపారు.



ఈ సమావేశం లో మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎండీ ఫరూక్, ప్రభుత్వ విప్ లు కాల్వ శ్రీనివాసులు, బొమ్మిడి నాయకర్, పలువురు ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, గల్లా మాధవి, కాగితపు కృష్ణప్రసాద్, పితాని సత్యనారాయణ, గౌతు శిరీషా, చదలవాడ అరవింద బాబు, కూన రవికుమార్, కందికుంట వెంకటప్రసాద్, బొగ్గు రమణమూర్తి, గోండు శంకర్, మామిడి గోవిందరావు సహా ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, గాదె శ్రీనివాసులు నాయుడు, బీద రవిచంద్రయాదవ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున రావు, అడిషనల్ డైరెక్టర్ డి. చంద్రశేఖర్ రాజు, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ జి. భీమ్ శంకర్ రావు, పలువురు న్యాయనిపుణులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. వర్చువల్ లో మంత్రులు సత్యకుమార్ యాదవ్, అనిత, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్ రావు, ఎమ్మెల్యే లోకం నాగమాధవి పాల్గొని పలు సలహాలు సూచనలు అందజేశారు.

# విధ్వంసంతో సాధించేదేమీ లేదు

విధ్వంసంతో సాధించేదేమీ లేదనే వాస్తవాన్ని యువత తెలుసుకోవాలని పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. దేశాన్ని, జాతిని కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని కష్టపడి పని చేసేవారు జీవితంలో తప్పనిసరిగా ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. అమరావతిలోని అమృత యూనివర్శిటి స్నాతకోత్సవంలో మంత్రి నారా లోకేశ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బంగారు పతకాలు, పట్టాలు అందజేశారు. భారతీయులు ముఖ్యంగా తెలుగువారిలో నాయకత్వ లక్షణాల్ని గుర్తించి బహుళజాతి కంపెనీలు అవకాశాలు ఇస్తున్నాయని, సత్య నాదెళ్ల అందుకు నిదర్శనమని తెలిపారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నాను కాబట్టే నాయకుడిగా ఎదిగానని, అత్యవసర పరిస్థితిలో జైలు జీవితం అనుభవించానని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు.

స్కూలు, కాలేజీ, యూనివర్శిటిల్లో విద్యార్థి నాయకుడిగా పని చేసి ఎమ్మెల్యేగా గెలిచి రాజ్యసభ సభ్యునిగా, కేంద్రమంత్రిగా, ఉపరాష్ట్రపతిగా పనిచేయటం అంతా కష్టపడటం వల్లే వచ్చిందన్నారు. పదవి విరమణ తర్వాత యువతను ప్రోత్సహించటం కోసం ఇలా కాలేజీలు, యూనివర్శిటీలకు వెళు _న్నట్లు తెలిపారు. చదువు, ఉద్యోగం, భవిష్యత్తుపై దృష్టి సారించి ముందుకెళ్లాలని, సానుకూల దృక్పథంతో ఉంటే అనుకున్నది తప్పక సాధిస్తారని విద్యార్థులకు మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు.

### విద్యారంగంలో సమూల మార్పులు

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొని యువతను ఉత్తేజపరిచేలా మాట్లాడారు. భవిష్యత్ అవకాశాలను అందుపుచ్చుకునేలా విద్యారంగంలో సమూల మార్పులు తెస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ఏపీలో గతంలో ఎన్నడూ



లేనివిధంగా ఎకోసిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జీవితంలో ఉన్నతస్థానానికి చేరాలంటే కఠినమైన మార్గాన్ని మాత్రమే ఎంచుకోవాలని, గొప్ప ఆవిష్కరణ గొప్ప సంస్థ, ఏదైనా భిన్నంగా చేసే వారితోనే మొదలయ్యాయని స్పష్టం చేశారు. కృత్రిమ మేధ, క్వాంటం ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఇన్నొవేషన్స్ ప్రతిరోజూ కొత్త అవకాశాలు వస్తున్నాయని వాటిని అందిపుచ్చుకోవాలన్నారు.

### జీవితంలో ఉన్నతస్థితికి చేరాలంటే

యువత ఉద్యోగార్థులుగా మిగిలిపోకూడదు, ఉద్యోగాలు ఇచ్చేవారిగా ఎదగాలని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రపంచంలో మార్పు తీసుకురాగలమనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. జీవితంలో ఉన్నతస్థితికి చేరాలంటే మిమ్మల్ని సవాలు చేసే మార్గాన్ని ఎంచుకోవాలని, నిజాయితీతో పనిచేసి ప్రపంచాన్ని మార్చే ట్రెండ్ సెట్టర్లు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమృత విశ్వ విద్యాపీఠం అమృత యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ విజయేంద్ర, అడ్మినిస్ట్రేటివ్ డైరక్టర్ స్వామి నిజామృతానందపురి జీ, అమరావతి క్యాంపస్ రిజిస్ట్రార్ విపిన్ నాయర్, డీన్ సికె జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం అమరావతిలో కనిపిస్తోంది

రాజధాని అమరావతిలో మంత్రులు నారాయణ, అనిత, కొండపల్లి శ్రీనివాస్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రుల బంగ్లాలు, ఐకానిక్ టవర్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను పరిశీలించారు. అమరావతి నిర్మాణ పనులను సహచర మంత్రులకు నారాయణ వివరించారు. రాజధాని నిర్మాణానికి తీవ్రంగా కష్టపడుతున్నారంటూ నారాయణకు అమాత్యులు ధన్యవాదాలు తెలిపారు.

చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమరావతి నిర్మాణం చేసిందని గర్వంగా చెప్పుకుంటూ మంత్రులు సెల్ఫీలు దిగారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం అమరావతిలో కనిపిస్తోందని ప్రపంచానికి చాటి చెప్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్ ఎలా ఉండనుందో ఈ నిర్మాణాలు చూస్తే అర్థమవుతోందన్నారు. ప్రపంచస్థాయి రాజధానికి ఇదో మంచి ప్రణాళికని వారు పేర్కొన్నారు.





ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం అమరావతిలో కనిపిస్తోందని మంత్రి అనిత వెల్లడించారు. రాష్ట్ర భవిష్యత్ ఎలా ఉండనుందో రాజధాని చూస్తే అర్థమవుతోందన్నారు. బుద్ధిలేకుండా కొందరు మావిగన్ అని కన్ఫ్యూజ్ చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ నేతలు ఇక్కడికి వస్తే అమరావతి అభివృద్ధి ఏంటో చూపిస్తామని వివరించారు. డిసెంబర్ నాటికి అమరావతిలో 4000 ఇల్లు ప్రభుత్వానికి అందజేస్తామని నారాయణ చెప్పారని తెలిపారు.

"ఆంధ్రప్రదేశ్ ఆత్మ గౌరవం అమరావతిలో కనిపిస్తోంది. అమరావతిని చూస్తే రాష్ట్ర భవిష్యత్ అర్థమవుతోంది. వైఎస్సార్సీపీ నాయకులు ఇక్కడికి వస్తే రాజధాని అభివృద్ధి ఏంటో చూపిస్తాం. గొడ్డలి పార్టీ నాయకులు అమరావతిలో లోపాలు వెతికే పనిలో ఉన్నారు."

రాజధానితో రైతులు, ఉద్యోగులు, కార్మికులు ఎమోషన్?తో కనెక్టై ఉన్నారని అనిత వివరించారు. కానీ గొడ్డలి పార్టీ నాయకులు అమరావతిలో లోపాలు వెతికే పనిలో ఉన్నారని ఆమె విమర్శించారు. ప్రపంచస్థాయి రాజధానికి మంచి ప్రణాళికతో ముందుకెళ్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సీఎం చంద్రబాబు ముందుచూపుతో అమరావతి నిర్మాణం జరుగుతోందన్నారు. భావితరాలకు మంచి భవిష్యత్ ఉండేలా ఇది ఉందని ఆయన పేర్కొన్నారు.

మరోవైపు ప్రజలంతా అమరావతికి వచ్చి ఇక్కడ జరిగే అభివృద్ధి చూడాలని మంత్రులు ఆకాంక్షించారు. ప్రపంచస్థాయి రాజధానికి మంచి ప్రణాళికతో ముందుకెళ్తున్నారని వెల్లడించారు. ఇక్కడి నిర్మాణాలు చూస్తే చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలో దూరదృష్టితో ఆలోచించి ఇలాంటి రాజధాని కట్టడమనేది చాలా మంచి ఆలోచనని తెలిపారు. సీఎం చంద్రబాబు ముందు చూపుతో అమరావతి నిర్మాణ జరుగుతుందని చెప్పారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాల నిర్మాణాలు పూర్తయ్యాయని, త్వరలోనే ఇతర భవనాలు కూడా పూర్తవుతాయని వివరించారు. భావితరాలకు మంచి భవిష్యత్ ఉండేలా అమరావతి నిర్మాణం జరుగుతుందని మంత్రులు పేర్కొన్నారు.

## అపోహలు వద్దు

-మొదటిపేజీ తరువాయి

గోదావరి పుష్కరాల్లో రాష్ట్ర, దేశ, విదేశీ భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పుష్కర పుణ్య స్నానాలు ఆచరించే విధంగా తగిన కార్యాచరణ ఉండాలని సీఎస్ ఆదేశించారు. భక్తుల రద్దీ నిర్వహణ, స్నాన ఘట్టాల వారీగా తగిన ఏర్పాట్లు అవసరమన్నారు. వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు, ప్రముఖ స్వామీజీలు, ప్రముఖ ప్రవచన కర్తలను స్వయంగా కలిసి వారి సూచనలు, సలహాలను తీసుకుని పుష్కరాల సమర్థ నిర్వహణకు తోడ్పడాలని ఆదేశించారు. వారి సూచనలను, సలహాలను పుష్కరాల కమ్యూనికేషన్ ప్లాన్‌లో పొందుపరచాలన్నారు. వాహనం దిగిన తర్వాత ఆయా స్నాన ఘట్టాల వరకు ఎంత దూరం నడవాలనే దానిపై కూడా స్పష్టంగా బోర్డులు ఉండాలన్నారు. గోదావరి నది వెంబడి ఏ స్నాన ఘట్టంలోనైనా పుష్కర స్నానం చేసినా పుణ్యం వస్తుందని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వారిలో విశ్వాసాన్ని కలిగించాలని చెప్పారు. కేవలం పలానా స్నాన ఘట్టంలో స్నానం ఆచరిస్తేనే పుణ్యం వస్తుందనే అపోహను ప్రజల్లో తొలగించాలని సూచించారు.

భక్తుల రద్దీ పెరిగే అవకాశం

భక్తుల రద్దీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాల్లో లక్షల్లో తరలి వచ్చే భక్తుల క్రమబద్ధీకరణకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ప్రతిపాదించారు. గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారి, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీరపాండ్యన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ గత పుష్కరాలకు సుమారు 4.80 లక్షల మంది భక్తులు వచ్చారన్నారు. రానున్న పుష్కరాలకు ఆ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నారు. పోలవరం, ఏలూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ 6 జిల్లాల్లో రూ. 3,161 కోట్ల అంచనాలో 21 శాఖల ద్వారా 4,695 వివిధ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ. 60 కోట్ల పనులు మొదలయ్యాయని చెప్పారు. ఇకపై గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులు అందరితో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

## చంద్రబాబు పాలన రైతులకు హానికరం

-మొదటిపేజీ తరువాయి

పారిశ్రామిక రంగాలు.. అన్నింటిలోనూ విధ్వంసమే కనిపిస్తోంది. ఇంకా చంద్రబాబునాయుడు పరిపాలనలో పొద్దుట లేచినప్పటి నుంచి మనకు కనిపించేది ఏమిటి అంటే.. ఎవరైనా అన్యాయం అయిపోయిన పరిస్థితులలో ప్రశ్నిస్తే, అక్రమ కేసులు. అక్రమ అరెస్టులు. ఇవి మాత్రమే చంద్రబాబునాయుడు పరిపాలనలో మనకు కనిపిస్తాయి. చంద్రబాబు పార్టీ అంటే వెన్నుపోటు పార్టీ. ఈ వెన్నుపోటు పార్టీ వల్ల రాష్ట్రానికి, ప్రజలకు బాధ తప్ప ఇంకేమైనా ఉందా అని అడుగుతున్నారు. రాష్ట్రంలో ఇవాళ వ్యవసాయ రంగాన్ని తీసుకోండి. 67 శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న నేపథ్యంలో 26 నెలలు కనీసం ఏ పంటకైనా కూడా గిట్టుబాటు ధరలు వచ్చాయా అని అడుగుతున్నాను. 26 నెలలుగా వరి, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తి, పెసర్లు, సజ్జలు, మిర్చి, పొగాకు, టమోటా, చీనీ పంటకు కానీ.. చివరకు మామిడి రైతులకు కూడా గిట్టుబాట్యు ధర రాని పరిస్థితి. ఇవాళ ఇక్కడికి వచ్చి నేను పొగాకు రైతుల ఆక్రందనల మధ్య నిలబడి ఉన్నా. ఈ పొగాకు రైతులు సంబంధించిన పంటను తీసుకున్నా, ఇవాళ కనిపిస్తున్నది ఏమిటి అని అంటే సంక్షోభమే. రైతులు ఇవాళ రోడ్డు ఎక్కుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఆత్మహత్య చేసుకున్నా కనీస పరామర్శ లేదు. నా కళ్ల ఎదుటే జంగారెడ్డిగూడెం సమీపంలోని బుట్టాయిగూడెం మండలానికి చెందిన వెంకటేశ్వరరావుగారి కుటుంబం నిలబడి ఉంది. పది ఎకరాల్లో సాగు చేసి, గిట్టుబాటు ధర రాక, పంటను అమ్ముకోలేక ఆ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన భార్య ఈ రోజు నా ఎదుట నిలబడి ఉంది. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి ఒక్క ఎంపీ కానీ, ఒక్క ఎమ్మెల్యే కానీ, ఒక్క మంత్రి కానీ వెళ్లలేదు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నా కనీసం పరామర్శ కూడా చేయని ప్రభుత్వం ఇది. నాడు పొగాకుకు అత్యధికంగా రూ.411. ఇప్పుడు కేవలం రూ.214 మాత్రమే. ఒక్కసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పరిస్థితిని గుర్తు చేసుకుందాం. 2023--24లో రాష్ట్రవ్యాప్తంగా ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాలు కలిపి పొగాకు సగటు ధర కిలోకు రూ.289 లభించింది. అత్యధిక ధర కిలోకు రూ.411 వరకు నమోదైంది. ఇవి నేను చెబుతున్న లెక్కలు కావు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) 2025, జనవరి 1న అధికారికంగా విడుదల చేసిన గణాంకాలు ఇవి. ఇప్పుడు పరిస్థితి ఏమిటని చూస్తే.. ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాలు కలిపి రాష్ట్రంలో పొగాకు కిలో సగటు ధర కేవలం రూ.214 మాత్రమే. అంటే ఒకప్పుడు రూ.289 వచ్చిన చోట ఇప్పుడు రూ.214 మాత్రమే వస్తోంది. అంటే ప్రతి కిలోపై రైతు సుమారు రూ.75 నష్టపోతున్నాడు. ఇదే ఉత్తరాది ప్రాంతంలో, ఇదే దేవరపల్లి ప్రాంతంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 2023--24లో పొగాకు కిలో సగటు ధర రూ.326 ఉండేది. ఇప్పుడు అదే ప్రాంతంలో ఆ సగటు ధర కేవలం రూ.236కి పడిపోయింది. రైతులు నమ్మి పంట వేస్తే, ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?. టొబాకో బోర్డు లిఖితపూర్వకంగా 142 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీని నమ్మి రైతులు పంట వేశారు. కానీ చివరకు కొనుగోలు చేసింది కేవలం 47.3 మిలియన్ కిలోలు మాత్రమే. అంటే హామీ ఇచ్చిన పరిమాణంలో కేవలం 33 శాతం మాత్రమే కొనుగోలు చేశారు. 105 రోజుల వేలం ప్రక్రియ ముగిసిపోయినా రైతుల వద్ద ఇంకా పెద్ద మొత్తంలో పొగాకు నిల్వలు ఉన్నాయి. ఇది రైతులకు ఎంతటి దుర్భర పరిస్థితిని తీసుకొచ్చిందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.

## విశాఖ సమగ్రాభివృద్ధికి మైక్రో ప్లానింగ్

-మొదటిపేజీ తరువాయి

అవకాశం ఉందని అధికారులు వివరించారు. ప్రైవేట్ రంగం నుంచి రూ. 5.30 లక్షల కోట్ల





పెట్టుబడులు, అలాగే రూ. 3.50-4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెల్లార్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ వంటివి విశాఖ, ఉత్తరాంధ్ర కేంద్రంగా వచ్చిన అంశాన్ని అధికారులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇప్పటికే విశాఖలో ఐటీ, డేటా సెంటర్ల సహా వివిధ రంగాలకు చెందిన ఎకో సిస్టం ఏర్పాటైందని.. దీనికి అనుగుణంగా వీఈఆర్ డెవలప్మెంట్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని... బేసిటీ ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేపట్టేలా ప్రణాళికలను సిద్ధం చేసినట్టు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. వీఈఆర్ పరిధిలో ఉన్న 6 అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అద్భుతమైన అభివృద్ధి జరగాలి. ఈ ప్రాజెక్టును వినియోగించుకుని ప్రతి ప్రాంతంలోనూ మౌలిక సదుపాయాల కల్పన పూర్తి స్థాయిలో జరగాలి. స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేపట్టాలి.. ప్రాజెక్టులను రాబట్టాలి. పెట్టుబడుల సాధన ద్వారా వివిధ రంగాల్లో ఉద్యోగాలను కల్పించే దిశగా చర్యలు చేపట్టాలి. ఈ మేరకు స్థానికంగా ఉండే యువతకు స్కిల్స్ అప్ గ్రేడ్ చేయాలి. కోస్టల్ మేనేజ్మెంట్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలి. పరిశ్రమలు, టౌన్ షిప్ ఎకో సిస్టమ్, టూరిజం ప్రాజెక్టులను అందుబాటు లోకి తీసుకురావాలి. దీంట్లో భాగంగా పీపీపీ ప్రాజెక్టులను అమల్లోకి తీసుకురావడం తోపాటు.. వాటికి వీజీఎఫ్ స్కీం అమలు చేసే అంశాలను పరిశీలించండి. అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక, విద్య, వైద్య శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.


# అయ్యప్పకు ప్రత్యేక పూజలు



పులివెందుల కదిలించే వార్త అర్బన్ ఆగస్టు 5

పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి సమీపంలో కొలువై ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయాస్తమ ఆలయ వ్యవస్థాపకులు గురు స్వామి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం,సహస్రనామార్చన, బిల్వ అర్చన,అష్టోత్ర శతనామావళి,తదితర పూజ కైకర్యాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో కార్తీక మాసం, 365 రోజులలో ప్రతి నిత్యము బుధవార రోజులలో స్వామివారికి విశేష పూజలు ధూప దీప నైవేద్యాలు భక్తుల సహాయ సహకారాలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంగ జరుగుతోందన్నారు.ప్రతి మాసంలో అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రంలో విశేష పూజలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంకాల సమయాన భజన కార్యక్రమాలు భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారశాల అభివృద్ధి పూర్వ విద్యార్థిని భూమిరెడ్డి శైల శ్రీ ఆర్థిక సహాయం.



సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 5 సింహాద్రిపురం మండలం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అంకాలమ్మ గూడూరు పూర్వ విద్యార్థిని భూమిరెడ్డి శైలజ పాఠశాల అభివృద్ధి కొరకు తన వంతుగా ?10000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా శైల మాట్లాడుతూ తన మదిలో చాలా రోజుల నుండి తను చదివిన పాఠశాల అభివృద్ధి కొరకు సహాయం చేయాలని కోరిక వుండేదని అది ఈనాడు నెరవేరినట్టు సంతోషంతో తెలియచేసారు. పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ. తాను ఇదే పాఠశాలలో చదివి ప్రస్తుతం సింహాద్రిపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నాను అని మీరు కూడా ఇష్టంగా. శ్రద్ధతో ఉపాధ్యాయులు బోధించే అంశాలను చక్కగా ఆకలింపు చేసికుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించి తద్వారా సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలియజేసారు. తమ పాఠశాలకు ఆర్థిక విరాళాన్ని అందించిన మేడం కి పాఠశాల ప్రాధా నోపాధ్యాయురాలు వై. అరుణకుమారి ధన్యవాదములు తెలియజేసారు.

## రోడ్డు అధ్వాన్నం.. విద్యార్థులు, స్థానికులకు తీవ్ర ఇబ్బందులు

### -వైఎస్ మదినాపురంలో దయనీయంగా మారిన అంతర్గత రహదారి

### -పరిష్కరించాలని స్థానికుల విజ్ఞప్తి



వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 5: వేంపల్లె పట్టణంలోని వైఎస్ మదినాపురం ప్రారంభ రోడ్డు నుంచి కాలనీలోకి వెళ్లే అంతర్గత రహదారి పూర్తిగా దెబ్బతిని బురదమయంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షానికే రోడ్డు మొత్తం నీటితో నిండిపోయి గుంతలు ఏర్పడటంతో రాకపోకలు ప్రమాదకరంగా మారాయి.ఈ ప్రాంతంలో చిన్నారుల పాఠశాల ఉండటంతో విద్యార్థులు ప్రతిరోజూ బురదలో నడుచుకుంటూ పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డు దుస్థితి కారణంగా స్కూల్ వ్యాన్లు కూడా లోపలికి రావడానికి ఇబ్బంది పడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర సమయంలో అనారోగ్యంతో ఉన్న వారిని ఆస్పత్రికి తరలించాల్సి వచ్చినా, ఆటోలు సైతం ఈ రహదారిలోకి రావడానికి నిరాకరిస్తున్నాయని వారు తెలిపారు.ఈ సమస్యను గతంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, "చూస్తాం.. రోడ్డు వేస్తాం" అనే హామీలకే పరిమితమైందని స్థానికులు పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వైఎస్ మదినాపురం రహదారిని వెంటనే అభివృద్ధి చేసి, ప్రజల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వ రెండేళ్ల ప్రగతి నివేదిక మేడిపండు చందం

### -'పైన పటారం.. లోన లొటారం' అంటూ సీఎం నివేదికపై తులసి రెడ్డి విమర్శలు

### -ఆత్మస్తుతి తగ్గించి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచన



వేంపల్లి, ఆగస్టు 5 (కదిలించే వార్త):

ముఖ్యమంత్రి విడుదల చేసిన కూటమి ప్రభుత్వ రెండేళ్ల ప్రగతి నివేదిక "మేడిపండు చందం.. పైన పటారం, లోన లొటారం"గా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు.బుధవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రగతి నివేదిక మొత్తం ఆత్మస్తుతి, పరనిందలతో నిండిపోయిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 2026 మార్చి 6న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కాగ్ నివేదిక ప్రభుత్వం వైఫల్యాలను స్పష్టంగా వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఆర్థిక క్రమశిక్షణ, స్థిరత్వం లేకపోవడంతో భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని కాగ్ నివేదిక హెచ్చరించిందన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో 365 రోజుల్లో 357 రోజులు రాష్ట్ర ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకు వద్ద ఓవర్‌డ్రాఫ్ట్, ఇతర రుణాల కోసం వెళ్లాల్సి వచ్చిందని, ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్లు అప్పు చేయగా, కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే రూ.3,56,655 కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని "రుణాంధ్రప్రదేశ్"గా మార్చిందని ఆరోపించారు.కర్ణాటక, తమిళనాడుతో పోలిస్తే రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని, నిత్యావసర వస్తువులు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రూ.21,273 కోట్ల అదనపు భారాన్ని ప్రజలపై మోపారని విమర్శించారు.సూపర్ సిక్స్ హామీల్లో సగానికి పైగా ఇంకా అమలు కాలేదని, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పెన్షన్ వంటి హామీలు నెరవేర్చకపోవడంతో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలు అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.కూటమి పాలనలో రాష్ట్రం "మద్యాంధ్ర, జూదాంధ్ర, డ్రగ్గాంధ్ర, గంజాయి ఆంధ్రప్రదేశ్"గా మారిందని, ఆరోగ్యశ్రీ వ్యవస్థ బలహీనపడిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అసంతృప్తితో ఉన్నారని ఆరోపించారు.కొత్త ఇళ్ల నిర్మాణం, కొత్త పెన్షన్ల మంజూరు, సాగునీటి ప్రాజెక్టుల పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర–రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీల అంశాలు పూర్తిగా విస్మరించబడ్డాయని అన్నారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే గ్రాంట్లు కూడా తగ్గాయని పేర్కొంటూ, "డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ట్రబుల్ ఇంజిన్ ప్రభుత్వంగా మారింది" అని విమర్శించారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆత్మస్తుతి తగ్గించుకుని, రాష్ట్ర అభివృద్ధికి నిర్మాణాత్మక కార్యాచరణ చేపట్టాలని డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి సూచించారు.

# అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు

### -తల్లిపాలు బిడ్డకు రక్షాకవచం

### -ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 5

పులివెందుల ప్రాజెక్టు పరిధిలోని సీయోనిపురం సచివాలయం ఆధ్వర్యంలో 'తల్లిపాల వారోత్సవాల' సందర్భంగా బుధవారం గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుపుకునే కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.?ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ (×జణూ) సూపర్‌వైజర్ బి.రాజ్యలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షహనా ప్రత్యూషలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి మరియు డాక్టర్ షహనా ప్రత్యూష మాట్లాడుతూబిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే



తల్లిపాలు (ముర్రుపాలు) బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని ప్రసాదించే మొదటి టీకా లాంటివి అని అందుకే బిడ్డ జన్మించిన గంటలోపే తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలన్నారు.తొలి ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని నీళ్లు కూడా పట్టకూడదు అని స్పష్టం చేశారు.?తల్లిపాల ప్రాముఖ్యతను,పాలు పట్టే సరైన విధానాలను,బిడ్డ శారీరక,మానసిక ఎదుగుదల లో తల్లిపాలు ఏ విధంగా దోహదపడతాయో ఈ సందర్భంగా తల్లులకు వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏఎన్ఎం చంద్రకళ,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు,స్థానిక గర్భిణులు,బాలింతలు మరియు చిన్న పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ప్రజా సేవలకు పదవులు అవసరం లేదు

### -ఎస్టీఐ కాలనీలో వీధి దీపాల సమస్య పరిష్కారం

### -స్పందించి వెలిగించిన మాజీ కౌన్సిలర్ కోడి రమణ



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 5 పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఎస్టీఐ కాలనీలో గత రెండు నెలలుగా వేధిస్తున్న వీధి దీపాల సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది.చీకట్లో కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను గమనించిన మాజీ కౌన్సిలర్ కోడి రమణ తక్షణమే స్పందించి,తన సొంత నిధులతో వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టారు.అధికారులు పట్టించుకోకపోవడంతోకాలనీలో గత రెండు నెలలుగా వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలిపారు.ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది.దీంతో విసిగిపోయినకాలనీవాసులు ఇటీవల ఈ సమస్యను మాజీ కౌన్సిలర్ కోడి రమణ దృష్టికి తీసుకెళ్లారు.స్థానికుల విన్నపంపై వెంటనే స్పందించిన కోడి రమణ, సమస్య తీవ్రతను అర్థం చేసుకుని స్వయంగా చర్యలు చేపట్టారు.వెలగని వీధి దీపాలన్నింటికీ మరమ్మతులు చేయించి,కొత్తవి అమర్చి కాలనీలో వెలుగులు నింపారు.ప్రజల సమస్య పట్ల ఆయన చూపిన ఉదారతకు, దాతృత్వానికి ఎస్టీఐ కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ బోనాలు" పుస్తక సమీక్ష

### -గ్రంథం పేరు:తెలంగాణ బోనాలు

### -పరిశోధన - రచన:డాక్టర్ ననుమాస స్వామి

### -సంపాదకులు:మామిడి హరికృష్ణ (భాషా సాంస్కృతిక శాఖ పూర్వసంచాలకులు)

### -ప్రచురణ:తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, హైదరాబాద్

### ధర: ?75/-

------------------

### -తెలంగాణ సంస్కృతి జీవనాడి 'తెలంగాణ బోనాలు'

------------------------------------

తెలంగాణ ప్రజల సాంస్కృతిక అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక 'బోనాలు'. ఆషాఢ మాసంలో వీధివీధినా ప్రతిధ్వనించే డప్పు దరువులు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల వీరంగాలు, పసుపు-కుంకుమల శోభతో విలసిల్లే ఈ పండుగ వెనుక సుదీర్ఘమైన చరిత్ర, శాస్త్రీయత మరియు సామాజిక జీవన సౌందర్యం దాగి ఉన్నాయి. తెలంగాణ విశిష్ట సంస్కృతిని, బోనాల పుట్టుపూర్వోత్తరాలను సమగ్రంగా ఆవిష్కరిస్తూ తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ప్రచురించిన ప్రామాణిక గ్రంథమే డాక్టర్ ననుమాస స్వామి రచించిన 'తెలంగాణ బోనాలు'.తెలంగాణ బోనాలు పండుగ అనేది కేవలం ఒక ఆచారం కాదు, అది ప్రజల ఆత్మీయత, మాతృదేవతా భక్తి, సామాజిక చైతన్యం కలిసిన ఒక సాంస్కృతిక గీతం. ఈ పుస్తకం ఆ గీతాన్ని చరిత్ర, సంస్కృతి, కళ, ఆరోగ్యం అనే నాలుగు రాగాలతో అద్భుతంగా ఆలపిస్తుంది.

**గ్రంథ నేపథ్యం -- వస్తు విశేషాలు**

మొత్తం ఎనిమిది అధ్యాయాలుగా విభజించిన ఈ పుస్తకంలో రచయిత బోనాల ఉత్సవాన్ని కేవలం ఒక ఆధ్యాత్మిక క్రతువుగానే కాకుండా చారిత్రక, మానవశాస్త్ర, పర్యావరణ మరియు సాహిత్య కోణాల్లో లోతుగా విశ్లేషించారు.శాక్తేయం – శక్త్యారాధన ఆవిర్భావం: ఆదిమ మాతృస్వామ్య సమాజంలో ప్రారంభమైన అమ్మతల్లి ఆరాధన, సింధూ నాగరికత కాలం నుంచి దక్షిణ భారతదేశంలో విస్తరించిన ద్రావిడ సంస్కృతి మరియు శక్త్యారాధన పరిణామ క్రమాన్ని తొలి అధ్యాయాలలో వివరించారు. కుటుంబ వ్యవస్థలో మహిళల ప్రాధాన్యత, సామాజిక సమానత్వం, సామూహిక ఉత్సవం వంటి అంశాలను బోనాల పండుగలో ప్రతిబింబిస్తుంది.

**రాజధాని బోనాల చరిత్ర:**

గోల్కొండ, లష్కర్ (సికింద్రాబాద్), బల్కంపేట, లాల్ దర్వాజా, ధూల్‌పేట్ ప్రాంతాల్లోని బోనాల ఉత్సవాల చారిత్రక నేపథ్యాన్ని కూలంకషంగా చర్చించారు. 1675లో కుతుబ్ షాహీల కాలంలో అక్కన్న-మాదన్నల ప్రోత్సాహంతో గోల్కొండలో మొదలైన బోనాలు, 1813 కలరా నివారణ మొక్కుబడితో ప్రారంభమైన ఉజ్జయిని మహంకాళి బోనాల వివరాలను ఈ పుస్తకం ద్వారా అందించారు.సాంస్కృతిక పూజాద్రవ్యాలు – ఉత్సవ పాత్రలు:బోనం తయారీ, ఘటం, కుంభం, తొట్టెలు, పలహార బండ్లు, ప్రభల విశిష్టతలతో పాటు శివసత్తులు, పోతురాజులు, పాంగ్యం, ఆచారవంతుల పాత్రల ప్రాధాన్యతను పొందుపరిచారు.స్థల పురాణాలు ఉ ఐతిహ్యాలు:ఆలంపురం జోగులాంబ, సవదత్తి ఎల్లమ్మ, ఓరుగంటి ఏకవీర, మైసిగండి మైసమ్మ మొదలైన గ్రామదేవతల పురాగాథలు జానపద మూలాలను గుర్తుచేస్తాయి.బోనాల వెనుక దాగివున్న 'అనంతమైన శాస్త్రీయత'ఈ గ్రంథంలో అత్యంత కీలకమైన భాగం 'బోనాల శాస్త్రీయత'. ఆషాఢ మాసంలో వర్షాలు ప్రారంభమై కొత్త నీరు రావడం వల్ల మశూచి, కలరా వంటి అంటువ్యాధులు వ్యాపించకుండా నిరోధించే క్రమంలో ఈ పండుగ ఆవిర్భవించిందని రచయిత విశ్లేషించారు.వేపాకులు, పసుపు, గంధం, నిమ్మకాయలు క్రిమిసంహారకాలుగా పనిచేస్తాయని, పోతురాజులు చల్లే పసుపు, డప్పుల హోరుతో నేల, గాలి శుద్ధి అవుతాయని,బోనం కుండపై వెలిగించే జ్యోతి సూక్ష్మక్రిములను అంతం చేస్తుందని వివరించడం ఈ పుస్తకం యొక్క ప్రాకృతిక చికిత్సాత్మక కోణాన్ని స్పష్టం చేస్తుంది.బోనాల ఉత్సవ సాహిత్యంచివరి అధ్యాయంలో బోనాల పాటల సాహిత్య వైవిధ్యాన్ని చర్చిస్తూ, జానపద గేయాల నుండి నేటి యూట్యూబ్, సినీ వర్ధమాన గీతాల వరకు ఉన్న పరిణామాన్ని చూపించారు. ప్రత్యేకించి సంపాదకులు మామిడి హరికృష్ణ రచించిన 'బోనం సాక' కవిత తెలంగాణ మలిదశ ఉద్యమ అస్తిత్వాన్ని, పల్లె-పట్టణ జీవన సంయోగాన్ని అద్భుతంగా ఆవిష్కరించింది.ఈ విలువైన గ్రంథానికి రచయిత డా. ననుమాస స్వామి గారు చేసిన పరిశోధనా కృషి ప్రతి అధ్యాయంలోనూ ప్రతిధ్వనిస్తుంది. బోనాల పండుగను చారిత్రక, సాంస్కృతిక, జానపద, శాస్త్రీయ, సామాజిక కోణాల నుంచి సమగ్రంగా విశ్లేషించి పాఠకులకు అందించడం ఆయన విశేష పాండిత్యానికి నిదర్శనం. ప్రామాణిక ఆధారాలు, విశ్లేషణాత్మక దృష్టి, సరళమైన భాష, విషయ గాంభీర్యం ఈ గ్రంథాన్ని ఒక ప్రామాణిక పరిశోధనా గ్రంథంగా నిలబెట్టాయి. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని భావితరాలకు సజీవంగా అందించాలనే రచయిత అంకితభావం ప్రతి పుటలో ప్రస్ఫుటమవుతుంది.అలాగే సంపాదకులు మామిడి హరికృష్ణ గారు ఈ గ్రంథ నిర్మాణంలో చూపిన సంపాదకీయ దక్షత ప్రశంసనీయం. అధ్యాయాల క్రమబద్ధీకరణ, విషయాల సమన్వయం, పరిశోధనా ప్రామాణికతను కాపాడుతూ పాఠకులకు సులభగ్రాహ్యంగా గ్రంథాన్ని తీర్చిదిద్దిన తీరు వారి సాహిత్యాభిరుచి, సాంస్కృతిక నిబద్ధతకు నిదర్శనం. భాషా--సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో వెలువడిన ఈ గ్రంథం తెలంగాణ వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసే విశిష్ట ప్రచురణగా నిలవడంలో ఆయన సంపాదకీయ కృషి కీలక పాత్ర పోషించింది. రచయిత పరిశోధనా దృష్టికి, సంపాదకుని సాహిత్య దూరదృష్టి తోడవడం కవర్ పేజీపై తెలంగాణ సాంస్కృతిక పటచిత్రంతో, లోపల విలువైన వర్ణచిత్రాలు మరియు అత్యంత ప్రామాణికమైన ఆధార గ్రంథాల జాబితాతో రూపుదిద్దుకున్న ఈ పుస్తకం ఒక పరిశోధనాత్మక నిధి. తెలంగాణ సంస్కృతిని, జానపద వారసత్వాన్ని అర్థం చేసుకోవాలనుకునే పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు, సాహిత్యాభిమానులు ప్రతి ఒక్కరి వద్ద ఉండవలసిన పఠనీయ ప్రామాణిక గ్రంథం "తెలంగాణ బోనాలు".

**-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'**

**కవి, రచయిత,అనువాదకుడు**

**9848493223.**

# ప్రజల ఆరోగ్య రక్షణకే కూటమి మొదటి ప్రాధాన్యం

### -పులివెందులలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

### -33 మంది లబ్ధిదారులకు రూ.24.53 లక్షల సాయం అందించిన ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 5

ప్రజల ఆరోగ్య రక్షణకే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యంపేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు మరియు అత్యవసర వైద్య సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్య తనిస్తోందని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారంపులి వెందుల పట్టణంలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎమ్ ఆర్ఎఫ్) కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 33 మంది లబ్ధిదారులకు సంబంధించి రూ.24.53 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. నిరుపేద కుటుంబాలు ఊహించని వ్యాధుల భారిన పడినప్పుడు, అత్యవసర శస్త్రచికిత్సల నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ప్రభుత్వం ఆపత్కాలంలో అండగా నిలబడుతోందని అన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## వేంపల్లెలో నిబంధనలను ఉల్లంఘిస్తున్న బ్రాంది షాపులు

### -తెల్లవారుజామున 5 గంటలకే తెరుస్తున్న బ్రాంది షాపులు
### -చూసి నడనట్లు వ్యవహరిస్తున్న పోలీసు, ఎక్సైజ్ అధికారులు
### -పులివెందుల సమన్వయ కర్త మూలం రెడ్డి ధృవకుమార్ రెడ్డి



వేంపల్లె(కదిలించే వార్త)ఆగష్టు5:

వేంపల్లెలోని బ్రాంది షాపులు నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఎక్సైజ్ అధికారులు, పోలీసులు పట్టించుకోక పోవడం చాలా దారుణమని కాంగ్రెస్ పార్టీ పులివెందుల సమన్వయ కర్త మూలం రెడ్డి ధృవకుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్రాంది షాపులను ఉదయ 10 గంటలకు తెరిచి రాత్రి 10 గంటలకు మూసి వేయాలని నిబంధనలను పెట్టినప్పుటికి వేంపల్లెలోని ఒక బ్రాంది షాపు కూడ నిబంధనలను పాటించడం లేదని అరోపించారు. తెల్లవారుజామున 5గంటలకు బ్రాంది షాపులు తెరిచి మద్యాన్ని విక్రయాలు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు, పోలీసు అధికారులు చూసి చూడనట్లు ఉండడం గర్హనీయం అన్నారు. కూలీల రక్తాన్ని బ్రాంది షాపులు పీల్చు కోవడం సబబు కాదన్నారు. మాములు మత్తుల్లో ఎక్సైజ్ అధికారులు ఉండడంతోనే నిభంధనలను బ్రాంది షాపులు యాజమానులు యధ్ధేచ్ఛంగా విక్రయాలు చేయడం జరుగుతున్నట్లు తెలుస్తున్నదని తెలిపారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారుల కన్నుల ముందే తెల్లవారుజామునే బ్రాంది షాపులు తెరుస్తున్న పట్టించుకోక పోవడం దారుణమని తెలిపారు. బ్రాంది షాపులు తెల్లవారుజామునే తెరవడం వలన మద్యానికి బానిస అయిన ప్రజలు కూలీ పనులకు కూడ వెళ్లకుండా బ్రాంది షాపుల వద్దకు వెళ్లి మద్యం సేవించి ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై పడిపోవడం జరుగుతున్నదని తెలిపారు. మద్యం షాపులు నిబంధనల మేరకు ఉదయం 10 గంటలకు మాత్రమే తెరవాలని తెల్లవారుజామున తెరుస్తే మాత్రం బ్రాంది షాపులు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కాబట్టి పోలీసు, ఎక్సైజ్ అధికారులు స్పందించి తెల్లవారుజామునే తెరుస్తున్న బ్రాంది షాపులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ధర్మవరం నుంచి లెన్స్‌కార్ట్‌ను బహిష్కరించాలని ఆర్‌డీఓకు వినతిపత్రం సమర్పించిన ధర్మవరం ఆప్టికల్ అసోసియేషన్



కదిలించే వార్త ధర్మవరం, ఆగస్టు 5:ధర్మవరం పట్టణంలో దశాబ్దాలుగా స్థానిక ఆప్టికల్ షాపులు నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తున్నామని, ఆప్టికల్ వ్యాపారంపైనే అనేక కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని ధర్మవరం ఆప్టికల్ అసోసియేషన్ వారు తెలిపారు. అదేవిధంగా లెన్స్‌కార్ట్ వంటి కార్పొరేట్ సంస్థల ప్రవేశం వల్ల స్థానిక చిన్న వ్యాపారులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆప్టికల్ అసోసియేషన్ వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ధర్మవరం నుంచి లెన్స్‌కార్ట్‌ను బహిష్కరించాలని కోరుతూ ఆర్‌డీఓకు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆప్టికల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసమే మా బలం: అజ్జుగుట్టు రఘునాథరెడ్డి

### - కుమ్మారంపల్లెలో 'ఇంటింటికీ తెలుగుదేశం' ప్రచారానికి విశేష స్పందన



వేంపల్లె(కదిలించే వార్త) ఆగస్టు 5 :

కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని టీడీపీ మండల ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లె మండలంలోని కుమ్మారంపల్లె గ్రామంలో బుధవారం నిర్వహించిన 'ఇంటింటికీ తెలుగుదేశం రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి సంక్షేమం' డోర్-టు-డోర్ ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, స్థానిక అవసరాలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వాటి ద్వారా కలుగుతున్న ప్రయోజనాలను తెలియజేశారు. అనంతరం అజ్జుగుట్టు రఘునాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరింత అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామునిరెడ్డి, వేమ కుమార్, జగన్నాథ్ రెడ్డి, బాలస్వామి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామ గంగిరెడ్డి, ఎక్స్ ఆర్మీ రెడ్డయ్య, శివకృష్ణారెడ్డితో పాటు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు భరోసా పోలీసుల ప్రాథమిక విధి

### -చోరీ సొత్తును బాధితురాలికి అందజేసిన పోలీస్ సిబ్బంది

సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 5బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి అని చోరీ సొత్తును బాధితులకు అందజేస్తూ సింహాద్రిపురం ఏ ఎస్ ఐ సిద్ధార్థ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే సింహాద్రిపురం గ్రామ పరిధిలో గడచిన ఏప్రిల్ మాసంలో ఇత్తడి మరియు రాగి వస్తువులను శుభ్రం చేస్తామంటూ నమ్మబలుకుతూ రంగనాయకమ్మ మెడలోని సుమారు మూడు తులాల బంగారు చైన్ ను అపహరించిన కేసుకు సంబంధించి అనేక మలుపులు తిరుగుతూ నిందితుడిని అదుపులోనికి తీసుకొని రికవరీ చేసి కోర్టు ప్రొసీడింగ్స్ ఫాలో అవుతూ బాధితులకు పోలీసు సిబ్బంది సొమ్మును అందజేయడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు బాధితురాలు తదితరులు పాల్గొన్నారు




# ఖరీఫ్ సీజన్‌లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

### -రైతులకు పంట సంరక్షణ, పంటల బీమా, ఈ-పంట నమోదుపై అవగాహన







వేంపల్లె(కదిలించే వార్త)ఆగస్టు 5 :

వేంపల్లె మండలం కుమారంపల్లి గ్రామంలో ఖరీఫ్ సీజన్ సందర్భంగా "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఇ. బాల గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై వరి పంటలో ఎదురయ్యే సమస్యలు, పంటల సంరక్షణ, ఈ-పంట నమోదు, పంటల బీమా, ప్రభుత్వ వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వినియోగంలో రైతులు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించిన వ్యవసాయ అధికారి, వరి పంటలో కాండం తొలిచే పురుగు, ఆకుముడత వంటి తెగుళ్ల నివారణకు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వరిలో కాలి బాటలు ఏర్పాటు చేయడం ద్వారా సుడిదోమ సమస్యను నివారించవచ్చని తెలిపారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. వరి సాగు చేస్తున్న రైతులు ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వినియోగించాలని, చౌడు భూముల్లో ఎకరాకు 200 కిలోల జిప్సమ్ వేయాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల్లో పంటల బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద బీమా నమోదు చేసుకునేందుకు ఆగస్టు 15 చివరి తేదీ అని తెలిపారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల అర్హతలు, అనర్హతలపై రైతులకు వివరించారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం రైతు సేవా కేంద్రంలో పాస్‌బుక్, ఆధార్, మొబైల్ నంబర్‌తో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే వ్యవసాయ అనుబంధ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఈ నమోదు అవసరమని తెలిపారు. అలాగే ప్రతి రైతు ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని, నమోదు చేసిన రైతులకే సున్నా వడ్డీ పంట రుణాలు, పంట నష్టపరిహారం, పంటల బీమా, కనీస మద్దతు ధర, ప్రభుత్వ పంట కొనుగోలు వంటి ప్రయోజనాలు అందుతాయని వివరించారు. అనంతరం వ్యవసాయ అధికారి పంట పొలాలను సందర్శించి, పంటల నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, కుమారంపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం

### -ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: అజ్జుగుట్ట రఘునాథ్ రెడ్డి
### -క్లస్టర్ ఇన్‌చార్జిల సమావేశంలో దిశానిర్దేశం



వేంపల్లె (కదిలించే వార్త)ఆగస్టు 5 :

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి సత్తా చాటాలని టీడీపీ మండల ఇన్‌చార్జి అజ్జుగుట్ట రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వేంపల్లిలోని టీడీపీ కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జిలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ అధినేత ఆదేశాల మేరకు 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజలకు తగిన సహాయం అందలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేంపల్లి మండలంలో బాధితులకు కోట్లాది రూపాయల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం అందించిందని తెలిపారు. ఆ లబ్ధిదారులతో అనుబంధాన్ని కొనసాగిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి మద్దతు కోరాలని కార్యకర్తలకు సూచించారు. గ్రామాల్లో రహదారులు తదితర అభివృద్ధి పనులు జరుగుతున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుర్తింపు, అవకాశం కల్పించేందుకు పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని, అందువల్ల ప్రజల నుంచి పార్టీకి మంచి ఆదరణ లభిస్తోందని అన్నారు. ప్రతి కార్యకర్త నిర్భయంగా ప్రజల్లోకి వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జిలు మహమ్మద్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే), శివకృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, మడక శ్రీనివాసులు, ఫయాజ్, కరీముల్లా, పూలా అల్లాబక్ష్, ఇలియాస్, చింతరాంపల్లె వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దు

### - గ్రామస్తులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన


లింగాల క్రైమ్ కదిలించే వార్త ఆగస్టు 5

పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం చిన్నకుడల గ్రామంలో రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామసభ నిర్వహించి ట్రాఫిక్, శాంతిభద్రతలపై లింగాల పోలీసులు..అవగాహన కల్పించరు. జిల్లా పోలీసు అధికారి షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాలు, ఉన్నతాధికారుల సూచనల మేరకు లింగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న కుడాల గ్రామంలో లింగాల ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు..ఈ సందర్భంగా గ్రామస్తులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించాలని సూచించారు..అలాగే రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని, చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించేందుకు పోలీసు శాఖకు సహకరించాలని గ్రామస్తులను కోరారు..అనుమానాస్పద సంఘటనలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై వెంటనే డయల్-112 కు సమాచారం అందించాలని లింగాల ఎస్.ఐ జగదీశ్వర రెడ్డి సూచించారు..



# తెలుగుదేశం--రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి -సంక్షేమం' డోర్-టు-డోర్ కార్యక్రమం

### - ప్రజల విశ్వాసమే మా బలం..






పులివెందుల రూరల్ కదిలించే వార్త ఆగస్టు 5

పులివెందుల మండలంలోని యర్రబల్లి గ్రామంలో 'ఇంటింటికీ తెలుగుదేశం -- రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి - సంక్షేమం' డోర్-టు-డోర్ కార్యక్రమంలో పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి, పులివెందుల మండల టిడిపి అధ్యక్షుడు మార్తల. జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలిసి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి జరుగుతోందని తెలిపారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని మద్దూరు. వెంకటరామిరెడ్డిఅన్నారు. ఈ కార్యక్రమంలో పుష్పగిరి స్కూల్ ఓబుల్ రెడ్డి, ఎర్రబల్లి సొసైటీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, యర్రబల్లి శేఖర్, జయరామిరెడ్డి, ఆల్లిబాబు, సంజీవులు, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# నియోజకవర్గస్థాయి రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

-జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 5

రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు జరిగిన అన్యాయం పై, డీఎస్సీ అక్రమాలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన నియోజకవర్గస్థాయి రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో భాగంగా నియోజకవర్గస్థాయిలోని ప్రధాన కేంద్రాలలో కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసించి పాలక ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా నిరుద్యోగులు, యువత, విద్యార్థులు, మేధావులు, స్వచ్ఛంద సంస్థల వారు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలి వచ్చి డీఎస్సీ భాదితులకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

## జర్నలిస్టుల రైల్వే రాయితీని పునరుద్ధరించాలి

- ప్రధాని మోదీ,రైల్వే మంత్రికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లేఖ



న్యూఢిల్లీ/పులివెందుల అర్బన్ కదిలించే వార్త ఆగస్టు 05:

భారతీయ రైల్వేలో గుర్తింపు పొందిన జర్నలిస్టులకు గతంలో వర్తించిన రైలు ప్రయాణ రాయితీని వెంటనే పునరుద్ధరించాలని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,కేంద్ర రైల్వే,ఐటీ అండ్ సమాచార ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు అధికారిక డీఓ లేఖలు రాశారు. జర్నలిస్టులకు రైల్వే ప్రయాణ రాయితీ అనేది 1950ల చివర నుండి అమలవుతున్న ఒక దీర్ఘకాలిక సంక్షేమ చర్య అని ఎంపీ గుర్తుచేశారు. కాలక్రమేణా 2009లో ఫోటో ఐడీ కార్డ్ విధానం,2010లో జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు (భార్య/భర్త, ఆధారపడిన పిల్లలు, సహాయకుడికి) కూడా 50% రాయితీ విస్తరణ,మరియు 2016 బడ్జెట్‌లో ఐ.ఆర్.సి.టీ.సి ద్వారా ఆన్‌లైన్ ఇ-టికెటింగ్ వెసులుబాటు వంటి పారదర్శకమైన సంస్కరణలు వచ్చాయని పేర్కొన్నారు. మార్చి 2020లో కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి సమయంలో అనేక రకాల రాయితీలతో పాటు జర్నలిస్టుల కన్సెషన్‌ను కూడా రైల్వే శాఖ నిలిపివేసిందని తెలిపారు. అయితే,మహమ్మారి ముగిసి సాధారణ రైలు సర్వీసులు పునరుద్ధరించబడినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చే ఈ సదుపాయాన్ని మాత్రం ఇప్పటివరకు పునరుద్ధరించకపోవడం శోచనీయమని ఆయన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా నిలుస్తూ సమాజం పట్ల జర్నలిస్టులు అందిస్తున్న అపారమైన సేవలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రాధాన్యతా ప్రాతిపదికన జర్నలిస్ట్ కన్సెషన్ పాస్‌ను పునరుద్ధరించేలా రైల్వే మంత్రిత్వ శాఖకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని, అలాగే తక్షణమే చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తమ లేఖల ద్వారా అభ్యర్థించారు.

## భక్తిపార్వశ్యంతో కొనసాగుతున్నవిరాట పర్వ పఠనం



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 5

పులివెందుల శ్రీ పద్మావతి వెంకట రమణ స్వామి ఆలయం లో బుదవారం 22 వ రోజు కోనసాగు తున్న విరాట పర్వ పఠనం దేవస్థాన కమిటీ సబ్ కమిటీ మరియు శ్రీ మద్భగవ గీత ప్రచార సమితి వారి నిర్వహణ లో గత నెల 15 నుంచి ఆగస్టు 12 వరకు ఈబృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నారు సకాలం లోవర్షాలు పడి సర్వ జనులుసుఖంగా నుండుటకు లోక మంతా సుభిక్షంగా ఉండి వరుని దేవుని అనుగ్రహం కొరకు కార్యక్రమం ఏర్పాటు చేసి నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో వీరపు నాయన పల్లి రాధమ్మపఠనం చేయగా తొండూరు మండలం మల్లెల శ్రీ రత్నమయ్య వ్యాఖ్యానం చేసారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ మద్భగవగీత ప్రచార కమిటీ భాగవత పండితులు తదితరులు పాల్గొన్నారు

## కీచక హెడ్మాస్టర్ నాగయ్యను సస్పెండ్ చేయాలి..

-విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించిన విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలి

- పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి కే సుబ్బరాయుడు డిమాండ్.




కడప ఆగస్టు 5 కదిలించే వార్త

కడప నగరంలోని 45వ డివిజన్ పరిధిలోని చెమ్ముమియాపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ నాగయ్యను వెంటనే సస్పెండ్ చేసి, విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ చేపట్టాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్ (పీఎస్యు) రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భద్రత దృష్ట్యా విచారణ పూర్తయ్యే వరకు హెడ్మాస్టర్‌ను విధుల నుంచి తప్పించాలని, జిల్లా స్థాయి మహిళా ఉపాధ్యాయులు, సీనియర్ అధికారులతో ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బాధిత విద్యార్థులకు అవసరమైన మానసిక, సామాజిక సహాయంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపి, హరి, నరసింహ, రత్నపాల్ పాల్గొన్నారు.

# శ్రీ వరలక్ష్మీ వ్రతానికి తిరుచానూరులో విస్తృత ఏర్పాట్లు

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



తిరుపతి రూరల్ కదిరించే వార్త 5 ఆగస్టు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 21న జరగనున్న పవిత్ర శ్రీ వరలక్ష్మీ వ్రత మహోత్సవం సందర్భంగా పాల్గొనే వేలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ అధికారులు, అర్చకులు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ వరలక్ష్మీ వ్రత మహోత్సవానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, అన్నప్రసాదాల పంపిణీ, సక్రమమైన క్యూ లైన్లు, భద్రత, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వ్రతంలో పాల్గొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, వ్రతం నిర్వహించే ఆస్థాన మండపాన్ని సుందరమైన పుష్పాలంకరణలతో శోభాయమానంగా అలంకరించి, మహోత్సవానికి తగిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అనంతరం చైర్మన్ దంపతులకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందజేశారు. ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్ పట్టువస్త్రాలు సమర్పించి, శ్రీ వరలక్ష్మీ వ్రత మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టం కఠినంగా అమలు చేయాలి

-జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త ఆగస్టు 5

తిరుపతి బుధవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ప్రీ-కన్సెప్షన్ & ప్రీ-నేటల్ డయాగ్నస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ మరియు జిల్లా స్థాయి ~~ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవిరుద్ధమని, ఈ చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించే ఆసుపత్రులు, స్కాన్ సెంటర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, లైసెన్సులు రద్దు చేసే వరకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. లింగ సమతుల్యతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆడ శిశువు సంరక్షణకు అందరు ముందుకు రావాలన్నారు. చిట్టమూరు, కెవిబిపురం, పెళ్లకూరు ,సూళ్లూరుపేట, పుత్తూరు మండలాల్లో సెక్స్ రేషియో తక్కువగా ఉండటానికి గల కారణాలను ఎక్స్పర్ట్ కమిటీ ద్వారా విశ్లేషించి నివేదిక సమర్పించాలన్నారుఈ సమావేశంలో భాగంగా పీసీపీ ఎన్‌డీటీ చట్టం పరిధిలో: కొత్త స్కాన్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు 4 దరఖాస్తులు, 13 రెన్యువల్ దరఖాస్తులు,20 మార్పుల (మాడిఫికేషన్స్) దరఖాస్తులు మరియు ఏడు ఎఆర్టి సెంటర్లకు దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ తెలిపారు. అన్ని దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా వున్న వాటికి జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. మూడు ఎఆర్టి సెంటర్లలో సిబ్బంది మరియు రికార్డుల నిర్వహణ సరిగా లేదని ఏఆర్టి సెంటర్లను తనిఖీ చేసిన బృందం తెలపడంతో ఆ మూడు సెంటర్లకు ప్రస్తుతం అనుమతులను వాయిదా వేయాలని కలెక్టర్ తెలిపారుఈ సమావేశంలో కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీటి కష్టాలకు చెక్ పెడతాం.

-తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 5 ఆగస్టు

తిరుపతిలో దివ్యారామంతిరుమల శేషాచల కొండల నుండి వచ్చే ప్రతి నీటి చుక్క ఒడిసి పట్టి నగరంలో నీటి కష్టాలకు చెక్ పెట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు. సిటీ ఆఫ్ లేక్స్ ప్రాజెక్ట్ లో భాగంగా మున్సిపల్, తుడా, ఇరిగేషన్ అధికారులతో కలిసి తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, కమిషనర్ శారదా దేవి లు నగరంలోని దివ్యారామం, మాల్వాడి గుండం, కపిల్ తీర్థం ఫారెస్ట్ ప్రాంతాలను పరిశీలించారు. కపిల్ తీర్థం ఫారెస్ట్ లో మూడు కుంటలు ఉన్నాయని వాటిని మరింత పెంచితే కొంతమేర నీటిని నిల్వ ఉంచేందుకు వీలుంటుందని తెలిపారు. 200 మీటర్ల మేర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఐదు కిలోమీటర్ల మేర ఉన్న ఈ ప్రదేశంలో మరింత పెద్దగా పాండ్స్ ఏర్పాటు చేయగలిగితే తిరుపతికి నీటి కొరత తీరుతుందని తెలిపారు. తిరుపతి ప్రజలతో పాటు, తిరుమలకు వచ్చే భక్తులకు తగినంత నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రకృతికి దెబ్బ తినకుండా ఈ ప్రదేశంలో నీటి నిలువ చేసేందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పేరూరు చెరువును కూడా సుందరంగా తీర్చిదిద్దుతున్నామని టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, సూపరింటెండెంట్ ఇంజినీర్లు రవీంద్ర, శ్యాంసుందర్, ప్రసాద్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు ప్రసాద్, భాషా, హార్టికల్చర్ ఆఫీసర్ మాలతి, ఏసీపీ పార్వతి ప్రియ, మూర్తి, తుడా, మునిసిపల్, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

# సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థి సంఘాల ప్రవేశంపై నిషేధం విధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని

-ఏ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్య డిమాండ్ చేశారు.




కడప ఆగస్టు 5 కదిలించే వార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధిస్తూ తీసుకొచ్చిన జీవో ప్రజాస్వామ్యం స్ఫూర్తిని కూని చేసే చర్యని విద్యార్థుల రాజ్యాంగం వద్ద హక్కులపై సాగిస్తున్న దమన కాండకం ఇది పరాకాష్ట అని ఏ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఈ సందర్భంగా విలేకరులు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ జీవో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, విద్యార్థుల రాజ్యాంగబద్ధ హక్కులను కాలరాసే చర్య అని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లలో ఆహారం, తాగునీరు, వసతి, పారిశుద్ధ్యం, భద్రత వంటి సమస్యలను పరిష్కరించకుండా, వాటిని ప్రశ్నించే విద్యార్థి సంఘాలను అడ్డుకోవడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ప్రభుత్వం వెంటనే జీవోను ఉపసంహరించుకుని హాస్టళ్లలోని సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఇంతియాజ్, పద్మ, తేజ, మాలిక్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యులకు మాదిగల జేఏసీ ఘన సన్మానం





కడప, ఆగస్టు 5: కదిలించే వార్త

కడప నగరంలోని బాలాజీ నగర్‌లోని మాదిగల జేఏసీ కార్యాలయంలో ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌర సరఫరాల రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యులుగా ఎంపికైన టి. చైతన్య, రాజశేఖర్ లను మాదిగల జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు. పూల బొకేలు అందించి, దుశాలువలు కప్పి అభినందనలు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా టి. చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, అక్రమాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. దళిత నాయకులు, ప్రజల సహకారంతో మరింత సమర్థంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పెద్దలపల్లె ఓబులపతి, గౌరవ అధ్యక్షులు ఎస్. కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదురూరు బాబు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెన్‌జెడ్‌ను చూసి మోడీ భయపడ్డారు:


-యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నంది మండలం వెంకటసుబ్బయ్య



కడప, ఆగస్టు 5: కదిలించే వార్త

దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్యా అవకాశాల కొరత, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వంటి సమస్యలపై జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన నిరసనకు సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నంది మండలం వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో బుధవారం కడపలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నంది మండలం వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థులు, యువత తమ ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకునే అవకాశాన్ని కల్పించాలని, వారి స్వరాన్ని అణచివేసే చర్యలకు బదులుగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్రతోటి విజయకుమార్, కాజా మైనుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నూరు అబ్బాస్, అసెంబ్లీ అధ్యక్షుడు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-218



కృతజ్ఞతా మహద్గుణ్యం హృదయస్య విభూషణమ్ ।
ఉపకారస్మృతిర్నిత్యం సజ్జనత్వస్య లక్షణమ్ ॥ తాత్పర్యం.

మనకు మేలు చేసిన వారిని గుర్తుంచుకోవడం గొప్ప గుణం. కృతజ్ఞత మనిషి హృదయాన్ని మరింత విశాలం చేస్తుంది. ఉపకారాన్ని మరచిపోవడం సంస్కారానికి విరుద్ధం. "కృతజ్ఞత" గొప్ప విలువను కలిగి ఉంటుంది.అది సంబంధాలను మరింత బలపరుస్తుంది.

వినయం కృతజ్ఞతతో మరింత ప్రకాశిస్తుంది.మేలు చేసినవారిని స్మరించడం మన బాధ్యత.

కృతజ్ఞతే సజ్జనుని నిజమైన ఆభరణం.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## డేవిడ్ పాస్టర్‌కు ప్రభుత్వ మ్యారేజ్ లైసెన్స్ అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

### - క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది..ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 05 :

క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.అశోక్ నగర్ లో ఈ సి ఐ చర్చి పాస్టర్ డేవిడ్ కి ప్రభుత్వం మంజూరు చేసిన మ్యారేజ్ లైసెన్స్‌ను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారికంగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో క్రైస్తవుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. క్రైస్తవుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పాస్టర్ల సంక్షేమం కోసం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించడం, సబ్సిడీ రుణాలు, జెరూసలేం యాత్రకు ఆర్థిక సహాయం, చర్చి నిర్మాణాలకు ఆర్థిక సాయం వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటి

### -నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై చర్చ

### -డంపింగ్ యార్డ్, వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ అంశాలపై చర్చ



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 05 :

అనంతపురం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి (కలెక్టర్) ఓ.ఆనంద్ తో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటీ అయ్యారు. బుధవారం ఉదయం ఆయన కలెక్టరేట్ కు వెళ్లి ప్రత్యేక అధికారి ఆనంద్ తో పలు అంశాల గురించి చర్చించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పారిశుద్ధ్యం, డంపింగ్ యార్డ్ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసేలా అధికారులకు ఆదేశాలిస్తామని కలెక్టర్ అన్నారు. ఇంకా చేపట్టాల్సిన పనులకు సంబంధించిన నిధులు కూడా వచ్చేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. డంపింగ్ యార్డ్ లో చెత్త తరలింపు గురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ పనులు వేగవంతం సాగుతున్నాయని..ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలం సిద్ధం చేసేలా చూస్తామన్నారు. అలాగే పార్కు నిర్మాణానికి సంబంధించి కూడా కొన్ని అంశాలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలం నేపథ్యంలో నడిమి వంక, మరువ వంక పరిసర ప్రాంతాల్లో ఎక్కడా నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నట్టు కలెక్టర్ తెలిపారు. అలాగే ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అంశాలపై సానుకూలంగా స్పందించారు.



# శభాష్.. ఇదే స్ఫూర్తితో పని చేయండి...

### -ఇంటింటికీ కార్యక్రమం 100శాతం పూర్తి చేసిన 1వ క్లస్టర్ లోని బూత్ ఇంచార్జ్ లు

### -ప్రత్యేకంగా అభినందించి, సన్మానం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### -ఇదే విధంగా అంతా పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే

### -అర్బన్ నియోజకవర్గం టాప్ లో ఉండాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 05 :

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో అనంతపురంలోని 1వ క్లస్టర్ లోని బూత్ లలో వంద శాతం పూర్తి చేసి రికార్డ్ సృష్టించారు. ఈ కార్యక్రమం ప్రారంభించిన 8రోజుల్లోనే వందశాతం పూర్తి చేయడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ 1వ క్లస్టర్ పరిధిలోని నేతలను ప్రత్యేకంగా అభినందించి, సన్మానం చేశారు. నారాయణపురం లోని భువనేశ్వర్ నగర్ లో 1వక్లస్టర్ పరిధిలోని 4,5,7,8,9,10,11,12,18, 23 భూత్ ఇన్ ఛార్జిలకు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమాన్ని ఇంత వేగంగా ఎలా చేశారు..ఎంత మంది ప్రజలను కలుసుకున్నారు.. వారి స్పందన ఏంటి వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. క్లస్టర్ ఇంచార్జ్ డిష్ నాగరాజును, యూనిట్ ఇంచార్జ్ లు రఘునాథ్, వెంకటలక్ష్మమ్మ, హరి ప్రసాద్ లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ నాయకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారన్నారు. ముందుగా 1వ క్లస్టర్ లోని 10 బూత్ లు వంద శాతం పూర్తి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని నాయకులకు, శ్రేణులకు సూచించారు. అర్బన్ నియోజకవర్గం రాష్ట్రంలో టాప్ ప్లేస్ లో ఉండాలన్నారు. ఎవరు ఎంత కష్టపడుతున్నారన్నది పార్టీ గమనిస్తోందని పార్టీ కోసం కష్టపడే వారికి ఎప్పటికీ ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. బూత్ ఇంచార్జ్ లు అశ్విని, అక్షిత, మాధవి, రంగనాథ్, హాజీవలి, కదిరప్ప, వరాలమ్మ, రమేష్, శోభ, మౌనిక లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సన్మానించి అభినందించారు.

# చేతనైతే ఆధారాలతో మాట్లాడండి..లేదంటే సైలెంట్ గా కూర్చోండి

### -మెగా డీఎస్సీపై వైసీపీ ఆరోపణల మీద ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

### -నారాయణపురం గ్రామంలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం

### -గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి తేడా గమనించాలన్న ఎమ్మెల్యే

### -రాయలసీమ ప్రాజెక్టులను ఏరోజైనా పట్టించుకున్నారా అని నిలదీసిన దగ్గుపాటి



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 05 :మెగా డీఎస్సీపై ఆరోపణలు చేస్తున్న వైసీపీ వద్ద ఆధారాలు ఉంటే మాట్లాడాలని.. లేదంటే సైలెంట్ గా కూర్చోవాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. భువనేశ్వర్ నగర్ లో ఆయన కూటమి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నారాయణపురం పంచాయతీలో గతంలో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలకు బ్రిడ్జి, రోడ్లు, డ్రైనేజీల సమస్యలకు పరిష్కారం చూపించామన్నారు. గత ప్రభుత్వంలో ఏం చేశారు..కూటమి ప్రభుత్వంలో ఏం జరుగుతోందన్నది ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇది కక్షలు, కార్పణ్యాలు తీర్చుకుని గొడ్డలి పార్టీ కాదని.. ప్రజా క్షేమం కోరే కూటమి పాలన అని దగ్గుపాటి అన్నారు. గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థను నాశనం చేస్తే.. అలాంటి శాఖను మంత్రి నారా లోకేష్ ఛాలంజింగ్ గా తీసుకున్నారన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు మించిన స్థాయిలో బడులను మార్చారన్నారు. 16347ఉపాధ్యాయ పోస్టులను ఎలాంటి వివాదం లేకుండా భర్తీ చేస్తే.. దీనిపై వైసీపీ నాయకులు పూటకో రాద్ధాంతం చేస్తున్నారన్నారు. రాయలసీమ గురించి ఇక్కడి ప్రాజెక్టుల గురించి కానీ వైసీపీ నాయకులు ఏరోజైనా పట్టించుకున్నారా అని నిలదీశారు. ఈ రోజు హార్టికల్చర్ హబ్ కు 40వేల కోట్లు కేటాయించారని.. పీపీపీ మోడల్లో మరో 60వేల కోట్లు తీసుకొస్తున్నారన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు రాయలసీమకు తీసుకొచ్చారని.. ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పుతున్నాయన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా పోలవరం, అమరావతి వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు కేవలం ప్రభుత్వంపై బురదచల్లాలనే రోజుకో వివాదం సృష్టిస్తున్నారని.. వారు ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ క్లస్టర్ ఇంచార్జ్ డిష్ నాగరాజు, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, సంగా తేజస్విని, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, క్లస్టర్ ఇంచార్జ్ లు దళావాయి వెంకటనారాయణ, వన్నురప్ప, టిడిపి నాయకులు మారుతి కుమార్ గౌడ్, సున్నం శ్రీనివాసులు, రఘునాథ్, రమేష్, డాక్టర్ హరి ప్రసాద్, సింగవరం వ్యక్తం, నెట్టెం బాలకృష్ణ, అశ్విని, మాధవి, వరాలమ్మ, వెంకటలక్ష్మి, అక్షిత, శోభ, అయేషా నేహా, యశోద టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడలో సీఎం చంద్రబాబు ని కలిసి తమ కుమారుడు, కుమార్తెల వివాహానికి ఆహ్వానించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





విజయవాడ, కదిలించే వార్త, ఆగస్టు 05 :

విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మర్యాదపూర్వకంగా కలిశారు. పూల నాగరాజు కుమారుడు, గుమ్మనురు జయరాం కుమార్తె వివాహం ఆగస్టు 30న జరగనున్న నేపథ్యంలో వివాహ ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అందజేసి, కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వధూవరులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# ఆగస్టు 7, 8 తేదీల్లో ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

### -ఆగస్టు 7, 8 తేదీల్లో ధర్మవరంలో పలు కార్యక్రమాల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొననున్నారు

### -జాతీయ చేనేత దినోత్సవం, సీఎంఆర్ఎఫ్ పంపిణీ, నషా ముక్త్ భారత్ కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి...

ధర్మవరం, కదిలించే వార్త, ఆగస్టు 05: రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆగస్టు 7, 8 తేదీల్లో ధర్మవరం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు మంత్రి కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆగస్టు 07 ఉదయం 10:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని కదిరిగేట్ చేనేత విగ్రహం వద్ద నిర్వహించే జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని పేర్కొంది. అనంతరం మధ్యాహ్నం 1:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రతినిధులకు అందుబాటులో ఉంటారని వివరించింది. అదే రోజు సాయంత్రం 4:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తారని మంత్రి కార్యాలయం వెల్లడించింది.ఆగస్టు 08 ఉదయం 10:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని ఎస్బీఐ కాలనీలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించే నషా ముక్త్ భారత్ అభియాన్ (చీవీదీూ) కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొంటారని పేర్కొంది. మంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా కార్యక్రమాల నిర్వాహకులు సమయానికి హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రి కార్యాలయం కోరింది.

# పార్టీలకు అతీతంగా ప్రజాసేవే లక్ష్యం -- వైఎస్సార్సీపీ కార్యకర్తకు సైతం సీఎంఆర్ఎఫ్ సహాయం అందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**-మంత్రి చొరవతో 24 గంటల్లోనే రూ.1,24,138 సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి మంజూరు -- బాధిత కుటుంబానికి అందజేసిన హరీష్ బాబు**

**-ప్రజల ఆరోగ్యం విషయంలో రాజకీయాలకు తావులేదు -- మంత్రి సత్యకుమార్ యాదవ్ సేవా తత్వాన్ని కొనియాడిన హరీష్ బాబు**



ధర్మవరం, కదిలించే వార్త, ఆగస్టు 05:-- ప్రజలు ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా, వారి ఆపదలో అండగా నిలవడమే రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ లక్ష్యమని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ముదిగుబ్బ మండలం సంకేపల్లి గ్రామానికి చెందిన గణపర్తి. చంద్రకాంతమ్మ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన రూ.1,24,138 లెటర్ ఆఫ్ క్రెడిట్ (ూాజ) ను హరీష్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... వెన్నెముక సంబంధిత తీవ్ర సమస్యతో బాధపడుతున్న గణపర్తి. చంద్రకాంతమ్మ కుటుంబ సభ్యులు మంత్రి సత్యకుమార్ యాదవ్ ని కలిసి తమ ఆర్థిక పరిస్థితిని వివరించి సహాయం కోరారని తెలిపారు. వారి పరిస్థితిని పూర్తిగా అర్థం చేసుకున్న మంత్రి వెంటనే స్పందించి, సీఎంఆర్ఎఫ్ అధికారులతో ప్రత్యేకంగా సమన్వయం చేసి అవసరమైన ప్రక్రియను అత్యవసర ప్రాతిపదికన పూర్తి చేయించారని చెప్పారు. విన్నవించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే రూ.1,24,138 విలువైన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి మంజూరు కావడం మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ సహాయంతో తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (ాఎ×మీా)లో చంద్రకాంతమ్మకు అవసరమైన వైద్య చికిత్స అందే అవకాశం కలిగిందని తెలిపారు. గణపర్తి. చంద్రకాంతమ్మ కుటుంబ సభ్యులు వైఎస్సార్సీపీకి చెందిన కార్యకర్తలు అయినప్పటికీ, మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎలాంటి రాజకీయ భేదాభిప్రాయాలు చూడకుండా, ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికే అత్యంత ప్రాధాన్యం ఇస్తారని హరీష్ బాబు స్పష్టం చేశారు. ప్రజలు ఏ పార్టీకి చెందిన వారనేది మంత్రి ఎప్పుడూ చూడరు. ధర్మవరం నియోజకవర్గానికి చెందిన ప్రతి కుటుంబం తన కుటుంబమే అనే భావనతో సేవలందిస్తున్నారు. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడమే ఆయనకు ముఖ్యమైన బాధ్యత అని హరీష్ బాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆ సంకల్పాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగంగా సీఎంఆర్ఎఫ్ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రకాంతమ్మ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మేము ఏ పార్టీ వరము అని చూడకుండా మా కష్టసమయంలో వెంటనే స్పందించి, తక్కువ వ్యవధిలోనే సీఎంఆర్ఎఫ్ సహాయం మంజూరు చేయించి, వైద్య చికిత్సకు అండగా నిలిచిన మంత్రి సత్యకుమార్ యాదవ్ కి, అలాగే ఎల్ఓసిని అందజేసిన హరీష్ బాబు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతు సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం... ప్రతి అర్హ రైతుకు క్రాప్ ఇన్సూరెన్స్ అందాలి

**-బత్తలపల్లి మండల వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించిన హరీష్ బాబు**

**-ప్రతి రైతుకు క్రాప్ ఇన్సూరెన్స్ అందేలా అధికారులు కృషి చేయాలి -- హరీష్ బాబు**

**-వ్యవసాయ అధికారులు రైతుల పక్షాన నిలవాలి... రాజకీయాలకు దూరంగా పనిచేయాలి -- హరీష్ బాబు**

**-ఎల్ నినో ప్రభావంపై రైతులను అప్రమత్తం చేయాలి -- హరీష్ బాబు**

**-రైతు సంక్షేమంలో రాజకీయం వద్దు... ప్రతి అర్హ రైతుకు ప్రభుత్వ పథకాలన్నీ అందాలి -- హరీష్ బాబు**



ధర్మవరం, కదిలించే వార్త, ఆగస్టు 05:-- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, బత్తలపల్లి మండల వ్యవసాయ అధికారి (ఏవో), మండలంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హ రైతుకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా మండలంలోని ప్రతి రైతుకు క్రాప్ ఇన్సూరెన్స్ నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని, క్రాప్ బుకింగ్స్, క్రాప్ కటింగ్స్, క్రాప్ లోన్స్ విషయంలో రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే రైతులు తప్పనిసరిగా క్రాప్ బుకింగ్, క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకునేలా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఎల్ నినో (జుశ్రీ చీఱశీ) ప్రభావం, దాని వల్ల పంటలపై కలిగే ప్రభావం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతుల విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని, రైతులను రైతులుగానే చూడాలని, ఏ పార్టీకి చెందిన వారైనా సమానంగా సేవలు అందించాలని హరీష్ బాబు స్పష్టం చేశారు. రాజకీయ ఒత్తిళ్లు లేదా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఎన్డీఏ కార్యాలయానికి తెలియజేయాలని అధికారులకు సూచించారు. సమీక్షలో భాగంగా మండలంలో సాగు వివరాలు, క్రాప్ బుకింగ్ పురోగతి, పంటల వారీగా విత్తనాల పంపిణీపై అధికారులను హరీష్ బాబు అడిగి తెలుసుకున్నారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం 10,672 ఎకరాల సాగు విస్తీర్ణానికి గాను 2,893 మంది రైతులు క్రాప్ బుకింగ్ పూర్తి చేసుకోగా, మండలంలో సుమారు 90 శాతం మేర క్రాప్ ఇన్సూరెన్స్ నమోదు పూర్తయింది. మిగిలిన రైతులకు కూడా త్వరితగతిన క్రాప్ ఇన్సూరెన్స్ పూర్తి చేయాలని హరీష్ బాబు ఆదేశించారు. అదేవిధంగా బత్తలపల్లి మండలంలో రైతులకు అందించిన విత్తనాల వివరాలను కూడా అధికారులు సమర్పించారు. వాటి ప్రకారం రెడ్‌గ్రామ్ (మినీకిట్) ఎల్ఆర్‌జీ-105 రకం 402 బ్యాగుల నిల్వలో 390 మంది రైతులకు 384 బ్యాగులు (15.36 క్వింటాళ్లు) పంపిణీ చేయగా, ఎల్ఆర్‌జీ-133 మినీకిట్ 92 బ్యాగులలో 87 మంది రైతులకు 86 బ్యాగులు (3.44 క్వింటాళ్లు) పంపిణీ చేశారు. అలాగే గ్రౌండ్‌నట్ కే-6 టీఎల్ (30 కేజీలు) రకం 3,173 బ్యాగుల నిల్వలో 1,101 మంది రైతులకు 3,105 బ్యాగులు (931.50 క్వింటాళ్లు) అందజేయగా, టీసీజీఎస్-1694 (30 కేజీలు) రకం 668 బ్యాగులలో 231 మంది రైతులకు 614 బ్యాగులు (184.20 క్వింటాళ్లు) పంపిణీ చేసినట్లు అధికారులు వివరించారు. అదనంగా గ్రీన్ మాన్యూర్ ధైంచా విత్తనాలు 150 బ్యాగులను 41 మంది రైతులకు పూర్తిస్థాయిలో పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రతి పథకం చివరి రైతు వరకు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని హరీష్ బాబు సూచించారు. రైతు సంక్షేమం విషయంలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.ఓ ఓబీ రెడ్డి, బత్తలపల్లి మండల బిజెపి అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, ఆకులేటి వీరనారప్ప, అగ్రికల్చర్ అసిస్టెంట్లూ పాల్గొన్నారు.

# ధర్మవరం రూరల్ బీజేపీ పతాధికారులు సమావేశం నిర్వహణ

**-ఓబీసీ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుల నియామకం...**

**-కార్యకర్తల కృషితో ధర్మవరంలో బీజేపీని అగ్రస్థానంలో నిలబెడదాం**

**-గ్రామీణ స్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేయాలి**

**-ప్రతి గ్రామంలో సమర్థవంతమైన నాయకత్వమే బీజేపీ లక్ష్యం**

**-------- బీజేపీ మండల ఇన్‌చార్జ్ రమణమూర్తి, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు వ్యాఖ్య...**



ధర్మవరం, కదిలించే వార్త, ఆగస్టు 05:-- ధర్మవరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని గ్రామీణ స్థాయిలో మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దే లక్ష్యంతో బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ధర్మవరం రూరల్ బీజేపీ అధ్యక్షులు గొట్లూరు చంద్ర అధ్యక్షతన రూరల్ బీజేపీ పతాధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ మండల ఇన్‌చార్జ్ రమణమూర్తి, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీ పట్ల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి గ్రామంలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రజాప్రతినిధులను పార్టీ నుంచే తీర్చిదిద్దే విధంగా కార్యాచరణ ఉండాలని, ప్రతి కార్యకర్త ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం క్రమశిక్షణతో, సమన్వయంతో పనిచేస్తే గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అనంతరం ధర్మవరం రూరల్ బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా దర్శనమల ధనుంజయ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా గండ్లూరి ముత్యాలులను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల ఇన్‌చార్జ్ రమణమూర్తి, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు వారికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసి ప్రజల్లో పార్టీని మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ నియామకాల పట్ల ధర్మవరం రూరల్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి వారు విశేష కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేపీ మండల అధ్యక్షులు చంద్ర, మండల ఇన్చార్జి రమణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి చంద్ర మహేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నందా నాయక్, చిరంజీవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మరోసారి పెరగనున్న గ్యాస్ సిలిండర్ల ధరలు.. ఒకేసారి ఎంతంటే..? కేంద్రం షాకింగ్ డెసిషన్..!

కేంద్రం గ్యాస్ వినియోగదారులకు షాకిచ్చేలా మరో నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది. దీని వల్ల గ్యాస్ సిలిండర్ల ధరలు మరింత పెరగనున్నాయి. ఇటీవల గ్యాస్ సిలిండర్ల ధరలు కాస్త పెరిగాయి. ఇప్పుడిప్పుడే పరిస్థితులు సద్దుమణుగుతండగా.. కేంద్రం త్వరలో మరో షాకిచ్చేలా ప్లాన్ చేస్తోంది.గ్యాస్ వినియోగదారులపై భారం మోపేలా మరో నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోన్నట్లు తెలుస్తోంది. గ్యాస్ సిలిండర్లపై అదనపు రుసుములు వసూలు చేయాలని సమాలోచనలు చేస్తోంది. ఎల్పీజీ గ్యాస్‌కు సంబంధించి కిలోపై రూ.1.29పై రుసుంలు విధించాలని భావిస్తోంది. డొమెస్టిక్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లపై ఈ రుసుం విధించేందుకు సిద్దమవుతోంది. దేశంలో ఇంధన నిల్వలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఈ రుసుంలు వసూలు చేయాలని చూస్తోంది. అంతర్జాతీయంగా యుద్ధ పరిస్థితుల క్రమంలో దేశంలో ఎల్పీజీ సరఫరాకు అంతరాయం కలగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో దేశంలో ఎల్పీజీ అవసరాలను తీర్చేందుకు భారీ ప్లాన్ వేస్తోంది. ఇందుకోసం దాదాపు రూ. 4 లక్షల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసింది. ఇందుకోసం అదనపు రుసుంల రూపంలో ఎల్పీజీ వినియోగదారులపై భారం మోపనుందని తెలుస్తోంది.ఎంత ఛార్జీలు వేస్తారంటే..?ఇంటి అవసరాలకు ఉపయోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లపై కిలోకు రూ.1.29 రుసుము విధించాలని యోచిస్తోంది. దీని ద్వారా ప్రభుత్వానికి ఏటా సుమారు రూ.4375 కోట్ల ఆదాయం లభించనుంది. అయితే ఈ రుసుంలు విధిస్తే సామాన్యులపై భారం పడుతుంది. ఈ అదనపు ఛార్జీల వల్ల గ్యాస్ సిలిండర్ల ధరలు పెరుగుతాయి. ఒక సాధారణ గృహ సిలిండర్ ధర సుమారుగా రూ.18 మేర పెరిగే అవకాశం ఉంది. ఇక సీఎన్జీకి సంబంధించి ప్రతి ప్రామాణిక ఘనపు మీటరుకు రూ.1.43 సుంకాన్ని విధించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీని ద్వారా ఏటా సుమారుగా రూ.9,500 కోట్ల ఆదాయం కేంద్రానికి లభిస్తుంది.ఈ రెండు సుంకాల ద్వారా ప్రభుత్వానికి ఏటా సుమారు 1.5 బిలియన్ డాలర్లు సమకూరవచ్చు. ఈ డబ్బును ఎల్పీజీ, ఎల్ఎన్జి నిల్వ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించే అవకాశముంది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ఈ రుసుములు ఖరారు చేస్తే గ్యాస్ బిల్లులు సుమారు 2 శాతం మేర పెరగవచ్చు. దీని వల్ల గ్యాస్ వినియోగదారులపై భారం పడుతుంది.కేంద్రం వద్ద భారీ ప్రణాళికఇప్పటికే గ్యాస్ ధరలు పెరగ్గా.. వీటిని విధిస్తే మరింత పెరగుతుంది. ఈ ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా తుది ఆమోదం లభించలేదు. వివిధ మంత్రిత్వ శాఖల మధ్య చర్చల్లో ఉంది. కేంద్రం ఆమోదం తెలిపి కేబినెట్‌లో ప్రవేశపెట్టాక ఇది అమల్లోకి వస్తుంది. అయితే రాబోయే సుమారు 10 సంవత్సరాలలో ఎల్పీజీ నిల్వలను పెంచే విధంగా కేంద్రం భారీ ప్రణాళికలు రచిస్తోంది. దీనికి సుమారు 42 బిలియన్ డాలర్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ నిధులలో సగానికి పైగా నిల్వ మౌలిక సదుపాయాల నిర్మాణానికి ఖర్చు చేయనుండగా.. మిగిలిన మొత్తాన్ని ఇంధనాన్ని కొనుగోలు చేసి నిల్వ చేయడానికి వెచ్చిస్తారు.


# బత్తలపల్లి మండల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ

**రోడ్లు, బస్ షెల్టర్లు, వీబీజీ--రామ్‌జీ ఉపాధి పనులపై హరీష్ బాబు సమీక్ష**

**-ఉపాధి హామీ పనులకు మరింత వేగం... గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం -- హరీష్ బాబు**

**-ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం -- హరీష్ బాబు**

**-రోడ్లు, బస్ షెల్టర్లు, ఉపాధి పనులతో బత్తలపల్లి రూపురేఖలు మారుస్తాం -- హరీష్ బాబు**



ధర్మవరం, కదిలించే వార్త, ఆగస్టు 05:-- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు, బత్తలపల్లి మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తలపల్లి మండలంలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై సవివరంగా చర్చించారు. ముఖ్యంగా కొత్తగా నిర్మించాల్సిన బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, బస్ షెల్టర్ల ఏర్పాటు, అలాగే వీబీజీ--రామ్‌జీ (ఎదీ+--ఘఎ+) ఉపాధి పనుల అమలు, విస్తరణ, అవసరాలపై అధికారులు సమగ్ర వివరాలను హరీష్ బాబుకు అందించారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం బత్తలపల్లి మండలంలో నూతనంగా 72 సీసీ రోడ్లు, 114 గ్రావెల్ రోడ్లు అవసరమని తెలిపారు. అలాగే వేల్పుమడుగు గ్రామంలోని అక్కమ్మగారి ఆలయానికి ఒక కిలోమీటరు మేర బీటీ రోడ్డు నిర్మాణంతో పాటు 10 మీటర్ల వంతెన, సుబ్బరాయనపేట నుండి ఏలుకుంట్ల వరకు బీటీ రోడ్డు, అనంతసాగరం నుండి వెంకటగారిపల్లి వరకు రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డు, రామాపురం నుండి చిన్నగుంటపల్లి వరకు 600 మీటర్ల సీసీ రోడ్డు, మండలంలోని పలు గ్రామాల్లో మూడు నుంచి ఐదు బస్ షెల్టర్ల నిర్మాణం అవసరమని వివరించారు. సమావేశంలో వీబీజీ--రామ్‌జీ (VBG--RamG) ఉపాధి పనులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు, ఉపాధి హామీ పనులను గ్రామాల అభివృద్ధితో అనుసంధానం చేసే విధంగా కార్యాచరణ చేపట్టాలని హరీష్ బాబు అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు స్థానిక ప్రజలకు ఉపాధి లభించేలా పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాలని సూచించారు. ప్రతి గ్రామానికి అవసరమైన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తి వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీబీజీ--రామ్‌జీ ఉపాధి పనుల ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడటమే కాకుండా, స్థానిక కార్మికులకు నిరంతర ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హరీష్ బాబు పేర్కొన్నారు. అభివృద్ధి పనులు మరియు ఉపాధి కార్యక్రమాలు సమాంతరంగా కొనసాగితే గ్రామాల ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... మండలంలో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర అంచనాలు (ఎస్టిమేషన్లు), సాంకేతిక వివరాలు, ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేసి అందించాలని అధికారులను కోరారు. ఆ వివరాలను మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన పరిపాలనా అనుమతులు, నిధులు మంజూరు అయ్యేలా ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో బత్తలపల్లి మండలంలోని ప్రతి గ్రామానికి అవసరమైన రోడ్లు, బస్ షెల్టర్లు, వంతెనలు, ఉపాధి పనులు వంటి అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని హరీష్ బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బత్తలపల్లి మండల బిజెపి అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, ఆకులేటి వీరనారప్ప, ఇంజనీరింగ్ అసిస్టెంట్లూ పాల్గొన్నారు.

# పత్తికొండలో కూటమి బలోపేతానికి వద్దే సిమెంట్ పోలన్న సుడిగాలి పర్యటన

**-డబుల్ ఇంజన్ సర్కార్ సంక్షేమాన్ని ఇంటింటికీ తీసుకెళ్తున్న వద్దే సిమెంట్ పోలన్న**

**-ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నాయకత్వంలో తుగ్గిలి మండలం గిరిగిట్లలో ఇంటింటి కార్యక్రమం విజయవంతం**

పత్తికొండ, కదిలించే వార్త, ఆగస్టు 5 :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ ివిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నాయకత్వంలో పత్తికొండ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న లి"ఇంటింటి కార్యక్రమం"లిలో భాగంగా పత్తికొండ నియోజకవర్గ పరిశీలకులు వద్దే సిమెంట్ పోలన్న తుగ్గిలి మండలం గిరిగిట్ల గ్రామ పంచాయతీలో సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇంకా ప్రభుత్వ పథకాలు అందని అర్హుల వివరాలను సేకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వద్దే సిమెంట్ పోలన్న మాట్లాడుతూ, డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని అన్నారు. అదే అభివృద్ధి ఫలాలు పత్తికొండ నియోజకవర్గానికి అందించాలనే లక్ష్యంతో సోలార్ ప్లాంట్ వంటి భారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంపై ప్రజల్లో విశేష ఆదరణ ఉందన్నారు.ప్రజలతో మమేకమవుతూ, "ఏ ఇంటికి వెళ్లినా కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం కనిపిస్తోంది. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తాం" అని పేర్కొన్నారు.పత్తికొండ నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి ప్రభుత్వాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఇంటింటి కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని, ప్రజల ఆశీర్వాదంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని వద్దే సిమెంట్ పోలన్న ధీమా వ్యక్తం చేశారు.





# అంగరంగ వైభవంగా రైతు బాంధవుడి జన్మదిన వేడుకలు

**- బైక్ ర్యాలీతో కదం తొక్కిన తెలుగు తమ్ముళ్లు**

**- ఆర్డీటీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో బ్రెడ్లు, పళ్ళు పంపిణీ చేసిన నాయకులు**

**- ప్రజా నాయకుడి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నేతలు**





కళ్యాణదుర్గం, కదిలించే వార్త, ఆగస్టు 05 : రైతు భాంధవుడు, కళ్యాణదుర్గం అభివృద్ధి ప్రధాత, కృష్ణా జలాలు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని సంకల్పించి అందుకోసం నిరంతరం కృషి చేస్తున్న గొప్ప నాయకుడు, అడిగిన వారికి లేదనకుండా సాయం చేసే గుణం కలిగిన సేవకుడు కళ్యాణదుర్గం శాసనసభ్యులు



అమిలినేని సురేంద్ర బాబు గారి జన్మదినం సందర్భంగా కళ్యాణదుర్గంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు. ఉదయం నుంచే ప్రజావేదిక వద్దకు చేరుకున్న టీడీపీ నాయకులు, ఎమ్మెల్యే అమిలినేని అభిమానుల మధ్య భారీ కేక్ కట్ చేసి అక్కడి నుంచి బైక్ ర్యాలీతో పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో తిరిగి అనంతరం ఆర్డీటీ ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రులలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు..



# అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ రైల్వే సమస్యల పరిష్కారానికి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

న్యూఢిల్లీ, కదిలించే వార్త, ఆగస్టు 05 :



– అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సమస్యల పరిష్కారం, ప్రయాణికులకు మెరుగైన రైల్వే సౌకర్యాల కల్పన, రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త రైళ్ల మంజూరు, రైళ్ల నిలుపుదలలు, రైల్వే హాల్ట్‌లు, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణం తదితర అంశాలపై అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. అదే విధంగా గుంతకల్లు బళ్లారి మధ్యలో మూడు మరియు నాలుగు వరుసల ట్రాక్ నిర్మాణానికి 3500 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కి, రైల్వే శాఖ సహాయ మంత్రి సోమణ్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు.– ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న పలు రైల్వే సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ, అనంతపురము, కల్లూరు, గుత్తి, రాయలచెరువు మరియు రాయదుర్గం స్టేషన్ లలో పలు రైళ్ల నిలుపుదల, కొత్త రైలు సర్వీసుల ప్రారంభం, రైళ్ల సమయాల సవరణ, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణం, రైల్వే స్టేషన్ల అభివృద్ధి వంటి అంశాలను సమగ్రంగా వివరించారు.– గత పది సంవత్సరాలు గా రోజు విడిచి రోజులో వారానికి మూడు రోజులు మాత్రమే నడుస్తున్న కొండవీడు ఎక్స్‌ప్రెస్ (17211/17212) రైలును ప్రతిరోజూ నడపాలని కోరారు.– మచిలీపట్నం--యశ్వంత్‌పూర్ మార్గంలో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, కుటుంబ సభ్యులు, ముఖ్యంగా అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వివరించారు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ రైలును రోజువారీ సర్వీసుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు.– అలాగే ఉదయంవేళలో గుంతకల్లు--బెంగళూరు ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించాలని కోరారు.– విజయవాడ--బెంగళూరు, వందేభారత్ ఎక్స్ ప్రెస్ మరియు విశాఖపట్నం--బెంగళూరు వందే భారత్ స్లీపర్ రైళ్లను అనంతపురం మీదుగా ప్రతిరోజూ నడపాలని ఆయా పార్లమెంట్ పరిధిలోని టీడీపీ ఎంపీలందరూ ఎంపీ అంబికా తో పాటు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ని కోరారు.– దీనిపై కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ సానుకులంగా స్పందించి, అక్టోబర్ నెల నుంచి విశాఖపట్నం--బెంగళూరు వందే భారత్ స్లీపర్ రైలును నడపడానికి సుముఖాత వ్యక్తం చేశారు.– ప్రస్తుతం ఉన్న రైళ్లలో అధిక రద్దీ కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలకు వేగవంతమైన, సౌకర్యవంతమైన రైలు సేవలు అవసరమని, ఈ రైళ్లు ప్రారంభమైతే ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడంతో పాటు ఆంధ్రప్రదేశ్--కర్ణాటక రాష్ట్రాల మధ్య ఆర్థిక, పారిశ్రామిక, విద్యా, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ప్రత్యేకంగా మంత్రి కి ఎంపీ అంబికా వివరించారు.– ఎంపీ సమర్పించిన వినతిపత్రాన్ని సానుకూలంగా స్వీకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలను రైల్వే బోర్డు అధికారులతో సమీక్షించి, సాధ్యమైన మేరకు సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.– అనంతపురం జిల్లాకు మెరుగైన రైల్వే సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి సాధ్యం

**-జిల్లా అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి**

**-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, ఆగస్టు 05 :

పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు 70,వ జిల్లా పరిశ్రమల ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ...పరిశ్రమల స్థాపనతోనే జిల్లాలో అభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అనుమతులకు సంబంధించి ఇప్పటి వరకు 68 దరఖాస్తులు రాగా అందులో 48 దరఖాస్తులకు ఆమోదం తెలపడం జరిగింది. రెండు దరఖాస్తులను వివిధ కారణాల వల్ల తొలగించడం జరిగింది మిగిలిన 18 దరఖాస్తులను త్వరలో పరిష్కరిస్తామని పరిశ్రమల శాఖ జిఎం కలెక్టర్ కు తెలిపారు.ఈ ఏడాది జిల్లాలో 20 యూనిట్లకు గాను పెట్టుబడి రాయితీ 1,88,94,691 రూపాయలు కాగా ఇందులో విద్యుత్ శక్తి రాయితీ రెండు యూనిట్లకు 47,531 రూపాయలు. ఇందులో మొత్తం రూ .1.89,42,222 రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు.జిల్లాలో భారీ మరియు అతి భారీ పరిశ్రమల స్థాపనకు వివిధ నిర్మాణ దశలలో ఉన్న సిల్వర్ స్పార్క్, సుగుణ స్పాంజ్ ప్రైవేట్ లిమిటెడ్, సరళ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్, పరిశ్రమలు త్వరితగతిన పూర్తయ్యేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వివిధ నూతన పరిశ్రమల నిర్మించేందుకు స్థలం కేటాయించడం జరిగిందని వీటికి సంబంధించి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీకి గార్లదిన్నె మండలంలోని కణంపల్లె లో భూమి అడగడం జరిగిందని అందుకు సంబంధించి (డిపిఆర్) డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను త్వరగా తయారు చేసి తమకు పంపాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. విశ్వకర్మ స్కీమ్ కు అర్హులైనటువంటి దరఖాస్తుదారులకు శిక్షణ ఇచ్చి వారికి అవసరమైన రుణాలు మంజూరు చేయాలని ఎల్ డి ఎం కు సూచించారు. రుణాల మంజూరు లో బ్యాంకు అధికారులు



నిర్లక్ష్యం చేయకుండా అర్హులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 70 ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశాలు ప్రతినెలా క్రమం తప్పకుండా నిర్వహించి మరిన్ని నూతన పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు కూలంకషంగా వివరించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్, పరిశ్రమల శాఖ జిఎం, లీడ్ బ్యాంకు మేనేజర్, ఉద్యానవన శాఖ, డిఆర్డిఏ పిడి శైలజ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సిరివరంలో రీ-సర్వే Ground Truthing మరియు e-KYC పరిశీలన

**- ఈ-పంట (e-Crop) నమోదు ప్రక్రియ ప్రత్యక్ష తనిఖీ**

**- స్వర్ణ గ్రామ సచివాలయ సందర్శన -- హాజరు, సిబ్బంది పనితీరు పై సమీక్ష**

**- జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

లేపాక్షి, కదిలించే వార్త, ఆగస్టు 05 :లేపాక్షి మండలం సిరివరం రెవెన్యూ గ్రామంలో బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను మరియు రెవెన్యూ ప్రాజెక్టులను తనిఖీ చేశారు.సిరివరం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 222 (విస్తీర్ణం 11.29 ఎకరాల పట్టా భూమి) నందు జరుగుతున్న రీ-సర్వే "గ్రౌండ్ ట్రూథింగ్" ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా +ు వ-ఖ్జ ప్రక్రియను తనిఖీ చేసి, రీ-సర్వే పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సర్వే సిబ్బందికి ఆదేశించారు. భూమి యజమానులకు (రైతులకు) రీ-సర్వే విశేషాలు మరియు ఇ-కెవైసి ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అదే సర్వే నంబర్ 222లో రైతు వినోద్ సాగు చేసిన మొక్కజొన్న పంటను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం యాప్ ద్వారా నిర్వహిస్తున్న ఈ-పంట (e-Crop) నమోదు ప్రక్రియను స్వయంగా తనిఖీ చేశారు. ప్రతీ రైతు సాగు చేసిన పంటను తప్పనిసరిగా డిజిటల్ పద్ధతిలో నమోదు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు మద్దతు ధర పొందేందుకు ఈ-పంట నమోదు ఎంతో కీలకమని కలెక్టర్ తెలిపారు.సిరివరం లోని స్వర్ణ గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.సచివాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్, రికార్డులను పరిశీలించి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రస్తుతం సచివాలయ పరిధిలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ,

అభివృద్ధి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు సచివాలయ సేవలందిచే విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ పర్యటనలో లేపాక్షి తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, స్థానిక రెవెన్యూ, వ్యవసాయ, సచివాలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710